# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com | ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 | E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 6-10-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/98 Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :33 సంచిక:56 పేజీలు:6 వెల: రూ.1/-


**నేటి కందం-నేటికి అందం**

అచలమగు ప్రణాళికలను
రచియించెను చంద్రబాబు రాయల సీమన్
ప్రచలింప జేయ తోటగ
రుచిరమ్మగు లక్ష కోట్ల రూపాయలతోన్ !!

(లక్ష కోట్ల పెట్టుబడితో రాయల సీమను పండ్లతోటల పెంపకానికి కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పథకాలు రచించి అమలు చేస్తున్నారు)



-రాధశ్రీ

సెల్:9494481210

**చురక**

కంచె చేను మేస్తుంటే
కావలెవరు నేడింఇంకా
ప్రభుత్వాలే అక్రమాల్లో
పడిపోయి కులికినంకా
నిన్న వాళ్లు నేడు వీళ్లు
నిత్యం అవినీతి నోళ్లు
బయటకొచ్చే పరస్పరం
బట్టలిప్పుకుంటే వాళ్లు



-వేల్పుల నారాయణ

9440433475

# తెలంగాణను అంతర్జాతీయ విద్యా కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం: సీఎస్ సంజయ్ జాజు

హైదరాబాద్, అక్టోబర్ 5: తెలంగాణను అంతర్జాతీయ విద్యా కేంద్రంగా అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు (వశ్రీజీనిణజీనిజీ ఉనీలవతీనిఎవనిబి ఆూ ూజీనితీజీఎ ఏజీతీబీ) పేర్కొన్నారు. డిసెంబర్ 2027 నాటికి 67 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను పూర్తి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం, ఫ్యూచర్ సిటీలో విద్యాసంస్థల ఏర్పాటుపై సీఎస్ సంజయ్ జాజు ఈరోజు (సోమవారం) సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. జూన్ 2028 నాటికి 87 స్కూళ్ల ఏర్పాటుకు ప్రణాళిక చేస్తున్నామని తెలిపారు.

రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో దశలవారీగా యంగ్ ఇండియా స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు సీఎస్ వెల్లడించారు. ఒక్కో స్కూల్‌కు సుమారు 26 ఎకరాల్లో ఆధునిక మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఒకే క్యాంపస్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. క్రీడా మైదానాలు, హాస్టళ్లు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఫ్యూచర్ సిటీలో విదేశీ యూనివర్సిటీల క్యాంపస్‌లకు ప్రత్యేక విధానం తీసుకువస్తామని చెప్పారు.

ఇందుకోసం లండన్, బర్మింగ్‌హామ్ యూనివర్సిటీలతో పాటు మరో 4 విదేశీ వర్సిటీలు ఆసక్తి చూపిస్తున్నాయని సీఎస్ వివరించారు. విదేశీ వర్సిటీలకు మౌలిక వసతులు, పెట్టుబడులు, అనుమతులపై సమగ్ర విధానం ప్రవేశపెడతామని అన్నారు. గ్లోబల్ సమ్మిట్ నాటికి స్పష్టమైన కార్యాచరణ, ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు.

# ప్రీ-ప్రింటెడ్ ఫారం-7లపై పోలీసులకు ఫిర్యాదు

హైదరాబాద్, అక్టోబర్ 5: ఓటర్ల జాబితాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు, ఇతర అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేందుకు ప్రీ-ప్రింటెడ్, ప్రీ-ఫిల్ చేసిన ఫారం-7 దరఖాస్తులను ఉపయోగిస్తున్నారనే ఆరోపణలపై టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కో-ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్ హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

ఆయనతో పాటు కమిటీ సభ్యులు వాజీద్ హుస్సేన్, ఎన్ఐఆర్ కో-ఆర్డినేటర్ గంప వేణుగోపాల్, హైదరాబాద్, సికింద్రాబాద్, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు ఖాలిద్ సైఫుల్లాహ్, దీపక్ జాన్, మోత రోహిత్ తదితరులు ఫిర్యాదు సమర్పించారు. ఈ వ్యవహారంపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి ప్రత్యేక దర్యాప్తు బృందం(ఎస్ఐటీ) ఏర్పాటు చేయాలని రాజేష్ కుమార్ డిమాండ్ చేశారు.

ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ నంబర్ 210కు చెందిన బీజేపీ బూత్ లెవల్ ఏజెంట్‌గా పేర్కొంటున్న శివేగి బాలచందర్ అలియాస్ బాలు.. కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్ షార్ఫుద్దీన్, ఆయన కుటుంబంలోని సుమారు 31 మంది సభ్యుల పేర్లపై ఫారం-7 దరఖాస్తులు సమర్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఈ దరఖాస్తులు ముందుగానే ప్రీ-ప్రింట్, ప్రీ-ఫిల్ చేసి సిద్ధం చేసినట్లు కనిపించడం అనుమానాలకు తావిస్తోందని రాజేష్ కుమార్ పేర్కొన్నారు. సంబంధిత వ్యక్తులు నిజంగానే దరఖాస్తులు సమర్పించారా? వాటిపై సంతకాలు చేశారా? వారి అనుమతి లేదా సమ్మతి ఉందా? అనే అంశాలపై దర్యాప్తు చేయాలని కోరారు.

ముషీరాబాద్‌తో పాటు బహదూర్‌పురా, గోషామహల్ నియోజకవర్గాల్లోనూ ఇదే తరహా ఫారం-7 దరఖాస్తులు వెలుగులోకి వచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బహదూర్‌పురా నియోజకవర్గంలో అక్టోబర్ 1న ప్రీ-ప్రింటెడ్ ఫారం-7 దరఖాస్తులు గుర్తించినట్లు తెలిపారు.

ఃగోషామహల్ నియోజకవర్గంలో అక్టోబర్ 3న సుమారు 15 దరఖాస్తులను పోలింగ్ బూత్ నంబర్ 173కు చెందిన బూత్ లెవల్ అధికారికి అందజేయడానికి ప్రయత్నించినట్లు ఆరోపించారు. అయితే వాటిపై సంబంధిత దరఖాస్తుదారుల సంతకాలు లేకపోవడంతో పాటు పెద్ద సంఖ్యలో ఒకేసారి దరఖాస్తులు రావడంతో అధికారి వాటిని స్వీకరించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఃతక్కువ వ్యవధిలో మూడు వేర్వేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకే తరహా ప్రీ-ఫిల్ చేసిన ఫారం-7లు వెలుగులోకి రావడం వెనుక ఒకే మూలం, ఒకే నమూనా, ఒకే డేటాబేస్ లేదా సమన్వయంతో పనిచేసే నెట్‌వర్క్ ఉందా అనే కోణంలో దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని రాజేష్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, వారి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చే ఓటర్ల ఎన్నికల వివరాలను సేకరించి.. వారి అనుమతి లేకుండా ఫారం-7లను సిద్ధం చేశారా అనే విషయాన్ని కూడా తేల్చాలని కోరారు.

ప్రీ-ప్రింటెడ్ దరఖాస్తులను ఎవరు తయారు చేశారు ఎక్కడ ముద్రించారు ఎవరికి పంపిణీ చేశారు ఎవరి ఆదేశాల మేరకు వాటిని బూత్ లెవల్ అధికారులకు సమర్పించారు దరఖాస్తుల్లోని వ్యక్తిగత ఎన్నికల సమాచారాన్ని ఎక్కడి నుంచి సేకరించారు అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఫిర్యాదులో కోరారు. ఇందుకోసం పత్రాలు, డిజిటల్ ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాలు, సంబంధిత వ్యక్తుల వాంగ్మూలాలను పరిశీలించాలని సూచించారు.

ఃతెలంగాణలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి పెద్ద సంఖ్యలో ప్రీ-ప్రింటెడ్ ఫారం-7 దరఖాస్తులు సిద్ధం చేసి అసెంబ్లీ ఇన్‌చార్జ్‌లకు, అనంతరం స్థానిక బూత్ లెవల్ ఏజెంట్లకు అందించారనే ఆరోపణలు కూడా ఉన్నాయని రాజేష్ కుమార్ తెలిపారు. ఈ ఆరోపణలు నిజమా కాదా అన్నది దర్యాప్తులో తేల్చాలని కోరారు. దర్యాప్తును కేవలం స్థానిక బూత్ లెవల్ ఏజెంట్లకే పరిమితం చేయకుండా ఫారాలను ఎవరు తయారు చేశారు, ఎవరు ముద్రించారు, ఎవరు ఆదేశించారు, ఎవరు పంపిణీ చేశారు, ఎవరు సమన్వయం చేశారు, ఎవరైనా ఆర్థికంగా లేదా సంస్థాగతంగా సహకరించారా అనే అంశాల వరకు విస్తరించాలని డిమాండ్ చేశారు.

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పాత్రపైనా దర్యాప్తు జరపాలని రాజేష్ కుమార్ కోరారు. ఈ వ్యవహారం గురించి ఆయనకు ముందస్తు సమాచారం ఉందా? ఎవరైనా ఆదేశాలు ఇచ్చారా? ఈ కార్యకలాపాలకు సహకారం అందించారా? అనే అంశాలను ఆధారాల ఆధారంగా విచారించాలని అన్నారు. రాజకీయ హోదా లేదా పార్టీ పదవితో సంబంధం లేకుండా దర్యాప్తులో ఎవరైనా నేరపూరిత బాధ్యత వహించినట్లు తేలితే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ ఘటనలను సాధారణ ఎన్నికల ప్రక్రియలో జరిగిన అవకతవకలుగా చూడకూడదని, నిజమైన ఓటర్ల పేర్లను అక్రమంగా ఓటర్ల జాబితా నుంచి తొలగించే ప్రయత్నం జరిగి ఉంటే అది ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని రాజేష్ కుమార్ అన్నారు. ముషీరాబాద్, బహదూర్‌పురా, గోషామహల్ ఘటనలను పరస్పరం అనుసంధానించి దర్యాప్తు చేయాలని కోరారు. వివాదాస్పద ఫారం-7ల అసలు కాపీలను స్వాధీనం చేసుకుని భద్రపరచడంతో పాటు సంతకాలు, చేతిరాత, ప్రింటింగ్ వివరాలు, పత్రాల మూలాలను ఫోరెన్సిక్‌గా పరిశీలించాలని సూచించారు.

ఃసంబంధిత బూత్ లెవల్ అధికారులు, ఏఈఆర్ఓలు, ఈఆర్ఓల వద్ద ఉన్న రికార్డులను భద్రపరచాలని, సీసీటీవీ ఫుటేజీ, డిజిటల్ కమ్యూనికేషన్లు, ప్రింటింగ్ రికార్డులు, చట్టపరంగా పొందగలిగే ఇతర ఆధారాలను సేకరించాలని కోరారు. సంబంధిత వ్యక్తుల వాంగ్మూలాలను నమోదు చేయడంతో పాటు హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర నియోజకవర్గాల్లోనూ ఇలాంటి ఫారం-7 దరఖాస్తులు సమర్పించబడ్డాయా? అనే అంశాన్ని పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారం వెనుక విస్తృతమైన వ్యవస్థీకృత నెట్‌వర్క్ ఉందా అనే విషయాన్ని వెలికితీయాలని కోరారు.

ఃదర్యాప్తులో ఆరోపణలు నిజమని తేలితే తప్పుడు సమాచారం ఇవ్వడం, తప్పుడు ప్రకటనలు చేయడం, నకిలీ పత్రాల తయారీ లేదా వినియోగం, మోసం, కుట్ర, వ్యక్తి పేరును దుర్వినియోగం చేయడం లేదా ఎన్నికల హక్కులను అక్రమంగా ప్రభావితం చేయడం వంటి నేరాలకు వర్తించే చట్టాల కింద బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాజేష్ కుమార్ కోరారు. ఫారం-7లో తప్పుడు ప్రకటనలకు సంబంధించి ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని నిబంధనలను, దర్యాప్తులో వాస్తవాలు నిర్ధారించిన మేరకు భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్లను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఃఅర్హత కలిగిన పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండటం ప్రజాస్వామ్య హక్కు అని రాజేష్ కుమార్ పేర్కొన్నారు. తప్పుడు దరఖాస్తులు, నకిలీ ప్రకటనలు లేదా వ్యక్తుల అనుమతి లేకుండా సిద్ధం చేసిన పత్రాల ద్వారా నిజమైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నం జరిగితే అది వ్యక్తిగత హక్కుపైనే కాకుండా ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థపైనా దాడి అవుతుందని అన్నారు.

ఃముషీరాబాద్, బహదూర్‌పురా, గోషామహల్‌లో వెలుగులోకి వచ్చిన ఘటనలు పరస్పరం సంబంధం లేనివా లేక సమన్వయంతో జరుగుతున్న చర్యలో భాగమా అన్నది పోలీసులు తేల్చాలని కోరారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఎస్ఐటీ ఏర్పాటు చేసి సమగ్ర, నిష్పక్షపాత దర్యాప్తు చేపట్టి అసలు సూత్రధారులను వెలుగులోకి తీసుకురావాలని పులిపాటి రాజేష్ కుమార్ డిమాండ్ చేశారు.

# గోల్డ్ షాప్‌లో భారీ చోరీ.. రూ.2 కోట్ల వజ్రాల అపహరణ

హైదరాబాద్, అక్టోబర్ 5: మేడిపల్లిలోని ఓ బంగారం షాప్‌లో భారీ చోరీ జరిగింది. అర్ధరాత్రి షాపు షెట్టర్ తొలగించి మరీ దుండగులు చోరీకి పాల్పడ్డారు. షాపులోకి ప్రవేశించిన దుండగులు సుమారు రూ.2 కోట్లు విలువ చేసే వజ్రాలను అపహరించినట్లు షాపు సిబ్బంది తెలిపారు. డైమెండ్స్‌తో పాటు బంగారు ఆభరణాలు కూడా చోరీకి గురైనట్లు మేనేజర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. వరంగల్ జాతీయ రహదారి మేడిపల్లి మెయిన్ రోడ్డులోని గోల్డ్ షాప్‌లో ఈ సంఘటన జరిగింది. ఈరోజు(సోమవారం) ఉదయం షాప్‌కు వచ్చిన సిబ్బంది చోరీ జరిగినట్లు గుర్తించారు.

వెంటనే పోలీసులకు సిబ్బంది సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న మేడిపల్లి పోలీసులు, క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు. షాపులోని సీసీ కెమెరా ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు ఏడు మంది దొంగలు చోరీ చేసినట్టు అనుమానిస్తున్నారు.

# రాజ్యసభ ఎన్నికలకు 8 మంది అభ్యర్థులను ప్రకటించిన యూపీ బీజేపీ

లక్నో, అక్టోబర్ 5: రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ నుంచి 8 మంది అభ్యర్థుల పేర్లను బీజేపీ ప్రకటించింది. కుల సమీకరణలకు తగినట్లు అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పురి పేరును యూపీ నుంచి వెల్లడిస్తారని ఆశించారు. కానీ యూపీ జాబితాలో ఆయన పేరు లేదు. కేంద్ర సహాయ మంత్రి బీఎల్ వర్మ, స్మృతి ఇరానీ పేర్లు కూడా ఆ లిస్టులో లేకపోవడం గమనార్హం. ధర్మపాల్ సింగ్, రాధాకాంత్ ఓజా, ప్రకాశ్ పాల్, ఎమ్మెల్సీ విద్యాసాగర్ సోంకర్, గోపీ కృష్ణ పాండే, రామ్ ప్రతాప్ సింగ్ చౌహాన్, మాజీ ఎంపీ ప్రియాంక సింగ్ రావత్, శ్రుతి గంగావర్.. యూపీ నుంచి బీజేపీ అభ్యర్థులుగా రాజ్యసభకు నామినేట్ కానున్నారు. మొత్తం 10 సీట్లను యూపీ నుంచి నింపనున్నారు. దీంట్లో బీజేపీ ఏడు సీట్లను ఈజీగా గెలుచుకోనున్నది. అయితే 8వ సీటు కోసం మాత్రం పోటీ తప్పదు. అక్టోబర్ 16న ఎన్నిక జరగనున్నది.

# సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ కవిత ఆందోళన

హైదరాబాద్, అక్టోబర్ 5: సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ తెలంగాణ రక్షణ సేన ఆందోళనకు దిగింది. ఈరోజు(సోమవారం) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో.. నగరంలోని సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి లాభాల్లో కార్మికులకు 35% వాటా చెల్లించాలని, మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులందరినీ అన్ ఫిట్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. నెలకు 2 సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలని, మారుపేర్లు (అలియాస్ నేమ్స్) కార్మికుల సమస్య పరిష్కరించాలని పట్టుబట్టారు.

# మెదడు మిస్టరీపై స్టడీ.. ముగ్గురు శాస్త్రవేత్తలకు మెడిసిన్ నోబెల్

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 5: వైద్యశాస్త్రంలో ఈ యేటి నోబెల్ బహుమతి(ఔనీఎవశ్రీ ఖతీతిలివ)ని ప్రకటించారు. మెడిసన్‌లో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ దక్కింది. కార్ల్ డిసెరోత్, పీటర్ హేగ్‌మాన్, జార్జ్ నగేల్ .. 2026 మెడిసిన్ నోబెల్ బహుమతి గెలుచుకున్నారు. ఐయాన్ ఛానల్స్‌తో పాటు ఆప్టో జెనటిక్స్‌లో ఆ ముగ్గురు శాస్త్రవేత్తలు కొత్త డిస్కవరీ చేసినట్లు నోబెల్ కమిటీ తన ప్రకటనలో పేర్కొన్నది. మెదడులో కలిగే ఆలోచనలు, జ్ఞపకాలు, భావోద్వేగాలు, ప్రవర్తనల గురించి పరిశోధకులు అధ్యయనం చేస్తున్నారు. అయితే తాజాగా ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు ఆప్టోజెనటిక్స్‌లో కొత్త విషయాన్ని కొనుగొన్నారు. మెదడులో ఉన్న నాడీ కణాల స్విచ్ ఆన్, స్విచ్ ఆఫ్ యాక్టివిటీ గురించి ఈ శాస్త్రవేత్తలు తేల్చారు. అయితే వీళ్లు కనుగొన్న పద్ధతుల్లోనే వివిధ దేశాల్లోనూ ల్యాబ్‌ల్లో మెదడు మిస్టరీని స్టడీ చేస్తున్నట్లు నోబెల్ కమిటీ పేర్కొన్నది.

1901 నుంచి 116 మెడిసిన్ ప్రైజ్‌లను ప్రకటించారు. 232 మంది వ్యక్తులు మెడిసిన్‌లో ప్రైజ్ అందుకున్నారు. వైద్య శాస్త్రంలో నోబెల్ అందుకున్న అతిపిన్న వయస్కుడు ఫ్రెడిక్ బ్యాటింగ్. 32 ఏళ్ల వయసులో అతను ఆ అవార్డు గెలిచాడు. అవార్డు అందుకున్న వృద్ధుడిగా పేటన్ రౌస్ ఉన్నారు. ఆయన 87 ఏళ్ల వయసులో మెడిసిన్ నోబెల్ అందుకున్నారు. వైద్యంలో నోబెల్ బహుమతిని ఏ ఒక్క శాస్త్రవేత్త కూడా రెండోసారి గెలుచుకోలేదు. స్టాక్‌హోమ్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లో మెడిసిన్ నోబెల్‌ను ప్రకటిస్తారు. ఈ ఏడాది నోబెల్ బహుమతుల ప్రైజ్‌మనీ 12 మిలియన్ల స్వీడిష్ క్రానర్లుగా నిర్ధారించారు.

# 'ఫారం 6' సవరణలకు సుప్రీంకోర్టు ఆమోదం లేదు: ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 5: కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల సంఘం (ఈసీ) వినియోగించే 'ఫారం 6'లో ఎలాంటి సవరణలకు తాము ఆమోదం తెలుపలేదని సుప్రీంకోర్టు సోమవారం స్పష్టం చేసింది. అయితే ఈ మార్పులు ఎవరు చేశారో నిర్ధారించేందుకు సంబంధిత రికార్డులను తాము పరిశీలిస్తామని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్య కాంత్ తెలిపారు. (ఓనీటతిటతివట ఈనీతీఎ 6) సవరించిన ఫారం 6కు తాము ఆమోదం తెలుపలేదని, ఈ విషయంలో చాలా స్పష్టంగా ఉన్నామని ఆయన చెప్పారు. 'ఆ రికార్డులను సుప్రీంకోర్టుకు సమర్పించినప్పుడు 'ఫారం 6'లో ఎవరు మార్పులు చేశారో మేము చూడాలనుకుంటున్నాం' అని ఆయన అన్నారు.

జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఆయనను సస్పెండ్ చేస్తూ ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. తమకు స్పందన అందేంత వరకు ఈసీ నిర్ణయాలు చట్టానికి అనుగుణంగానే ఉన్నాయని తాము భావిస్తామని ధర్మాసనం పేర్కొంది. 'ఆ నివేదిక కచ్చితమైనది కావచ్చు, కాకపోవచ్చు. కానీ దాని ఆధారంగా మేము ఉత్తర్వులు జారీ చేయలేం. మేము వారి స్పందన కోసం వేచి ఉండాలి' అని సీజేఐ సూర్య కాంత్ పేర్కొన్నారు.

మరోవైపు 'ఫారం 6' అనేది 'ఓటర్ల నమోదు నియమావళి 1960'లో ఒక భాగం. దీనిని కేవలం ఒక సవరణ ద్వారా మాత్రమే మార్చడం సాధ్యమవుతుంది. అయితే 'ఫారం 6'కు ఒక అనుబంధ పత్రం జతచేయాలని 2025లో ఈసీ పేర్కొంది. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియ (సర్)లో భాగంగా కొత్త ఓటర్లు తమ తల్లిదండ్రులు లేదా తాత, నానమ్మలు లేదా తాత, అమ్మమ్మల గత ఓటర్ల జాబితాలతో అనుసంధానించే వివరాలను అందించాలని కోరడం వివాదస్పదమైంది.

అయితే తమకు తెలియకుండా లేదా తమ సిఫార్సు లేకుండా ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ (సర్), 'ఫారం 6' సవరణకు సంబంధించి సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని, ఉత్తర్వులు జారీ చేశారంటూ ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి ఆరోపించినట్లు సెప్టెంబర్ 25న ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక వార్తా కథనాన్ని ప్రచురించింది. ఆ ఇద్దరు ఎన్నికల కమిషర్లు గత 10 నెలల్లో కనీసం 14 సార్లు రికార్డుల్లో తమ అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో 'సర్' ప్రక్రియపై వివాదం తారాస్థాయికి చేరింది.కాగా, సెప్టెంబర్ 28న ఈ వివాదంపై ఈసీ స్పందించింది. 'ఫారం 6' సవరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. అలాగే జతచేయాల్సిన డిక్లరేషన్‌ను కూడా సుప్రీంకోర్టు సమర్థించినట్లు ఈసీ వెల్లడించింది. అయితే 'ఫారం 6'లో ఎలాంటి సవరణలకు తాము ఆమోదం తెలుపలేదని సుప్రీంకోర్టు సోమవారం స్పష్టం చేసింది. ఈ మార్పులు ఎవరు చేశారో నిర్ధారించేందుకు సంబంధిత రికార్డులను తాము పరిశీలిస్తామని సీజేఐ సూర్య కాంత్ పేర్కొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో సామాజిక బహిష్కరణ ఘటనలపై బీసీ కమిషన్ సీరియస్

నిజామాబాద్, అక్టోబర్ 5:: నిజామాబాద్ జిల్లాలో సామాజిక బహిష్కరణ ఘటనలపై తెలంగాణ బీసీ కమిషన్ సీరియస్ అయింది. సామాజిక బహిష్కరణ బాధితులతో నేరుగా బీసీ కమిషన్ మాట్లాడనుంది. ఇందులో భాగంగానే ఈనెల 7వ తేదీన నిజామాబాద్‌లో బీసీ కమిషన్ పర్యటించనుంది. గ్రామ అభివృద్ధి కమిటీల (ఎఆఅబ) తీరుపై కమిషన్ ఆరా తీయనుంది. తాళ్లారం గ్రామంలో బీసీల సామాజిక బహిష్కరణ ఘటనపై ప్రత్యేకంగా చర్చించనుంది.

ఆయా జిల్లాలో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నట్లు కమిషన్ గుర్తించింది. బాధితులు తమ ఫిర్యాదులను కమిషన్ ముందు వివరించేలా ఆదేశాలు ఇవ్వనుంది. ఈ క్రమంలోనే బీసీ కమిషన్ ముందు బాధితులు హాజరవ్వాలని సంబంధిత ూఉఊలను పోలీస్ కమిషనర్ ఆదేశించారు. కలెక్టర్, పోలీస్ కమిషనర్‌తో బీసీ కమిషన్ సమీక్షా సమావేశం నిర్వహించింది.

నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ అధికారితోనూ కమిషన్ సమీక్షా సమావేశం నిర్వహించింది. నిజామాబాద్‌లో 23 ప్రాంతాల బాధితులతో కమిషన్ భేటీ కానుంది. ఈనెల 7వ తేదీన ఉదయం 11 గంటల నుంచి ఎఊఅలో బాధితులతో సమావేశం కానుంది. ఈనేపథ్యంలోనే అధికారులతో బీసీ కమిషన్ ఇవాళ మధ్యాహ్నం కీలక సమీక్షా సమావేశం నిర్వహించింది. సామాజిక బహిష్కరణను అరికట్టేందుకు ముందస్తు చర్యలపై చర్చించింది.

# బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



మెదక్, అక్టోబర్ 5: మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని గంగాయిపల్లి నుంచి తండా మీదుగా చండి గ్రామం వరకు బీటీ రోడ్డు పనులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సోమవారం సర్పంచ్ రావెల్లి సాయిలుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.7 కోట్లతో మండలంలో ఏడు లింకు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చుతున్నట్లు తెలిపారు.

నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలు, తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు గత ప్రభుత్వం రూ.108 కోట్లు మంజూరు చేసిందని, అందులో 26 రోడ్లకు సంబంధించిన రూ.48 కోట్ల నిధులు నిలిచిపోయాయని తెలిపారు.

ప్రభుత్వం వెంటనే ఆ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

బిల్లులు నిలిచిపోయినప్పటికీ కాంట్రాక్టర్ కాంతారావు ముందుకొచ్చి రోడ్డు పనులు ప్రారంభించడం అభినందనీయమని ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పవన్‌కుమార్ గుప్తా, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గౌర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచులు ప్రవీణ్‌గౌడ్, నారాయణరావు, బానోత్ కవిత, బీఆర్ఎస్ నాయకులు మర్రి మహేందర్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్, జగన్‌రెడ్డి, లాయక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మెదడు పక్షవాత రుగ్మత పట్ల అవగాహన కలిగి ఉందాం !

## (06 అక్టోబర్ "ప్రపంచ మస్తిష్క (లేదా మెదడు) పక్షవాత దినం" సందర్భంగా)

ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో, లేదా ప్రసవానంతరం శిశువు అసాధారణ మస్తిష్క అభివృద్ధి లేదా మెదడు దెబ్బతినడం వల్ల శరీర కదలికలు, శరీర భంగిమలపై కలిగే దుష్ప్రభావం వల్ల వచ్చే రుగ్మతలను "సెరిబ్రల్ పాల్సీ" లేదా "మస్తిష్క (మెదడు) పక్షవాతం" అని పిలుస్తారు. మస్తిష్క పక్షవాతంలో బాధ పడుతున్న అభాగ్యుల్లో కండరాల నియంత్రణ, సమతుల్యత, సమన్వయాలకు సంబంధించిన సవాళ్ల ఫలితంగా సాధారణ జీవితం గడపడం చాలా కష్టం అవుతుంది. ఈ రుగ్మత వల్ల అతి సాధారణ సమస్యలతో పాటు దినచర్యలో ఇబ్బందులు, శరీర కదలికల్లో లోపాలు పట్టి పీడిస్తాయి. ఈ రుగ్మతను త్వరగా గుర్తించడం వల్ల ఉపశమన చికిత్సలు, ఫిజియోథెరపీ, పునరావాసం లాంటి చర్యలు తీసుకుని జీవన నాణ్యతలను పెంచుకునే వీలుంది.

ప్రపంచ మస్తిష్క పక్షవాత దినం–2026:

ప్రపంచవ్యాప్తంగా మస్తిష్క పక్షవాతం బారిన పడిన మిలియన్ల చిన్నారులు, పెద్దలు ఉన్నారు. మెదడు పక్షవాత రుగ్మతతో సతమతం అవుతున్న అభాగ్యుల సమస్యలను అర్థం చేసుకోవడం, వారిని అక్కున చేర్చుకోవడం, రుగ్మత ఉపశమన చర్యలు తీసుకోవడం, పూర్తి అవగాహన కల్పించడం, కుటుంబ సభ్యులకు బాసటగా నిలవడం, వారు ఎదుర్కొంటున్న సవాళ్లను అర్థం చేసుకోవడం, రుగ్మత చికిత్స పరిశోధనలు కొనసాగించడం, వీరి సంక్షేమానికి పునరావాస కేంద్రాలు నడపడం లాంటి పలు అంశాలను చర్చించడానికి వేదికగా ప్రతి ఏట 06 అక్టోబర్ రోజు "ప్రపంచ మస్తిష్క పక్షవాత దినం (వరల్డ్ సెరిబ్రల్ పాల్సీ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రసవ సమయంలో ఎదురయ్యే సమస్యలు, ముందస్తు లేదా అకాల ప్రసవాలు, మెదడు దెబ్బతినడం, ప్రసవ సమయంలో మెదడుకు సరిపోయే ఆక్సీజన్ అందకపోవడం వల్ల ఈ రుగ్మత వస్తుంది. 2026 ప్రపంచ మస్తిష్క పక్షవాత దినం ఇతివృత్తంగా "ప్రత్యేకం – ఐక్యత (యూనిక్ అండ్ యునైటెడ్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రపంచవ్యాప్తంగా ఈ సమస్యలు ఎదుర్కొంటున్న రోగులను ప్రత్యేకంగా చూసుకుంటూ, ఐక్యతతో పోరాడడం జరు?తుంది. ఈ రోజు ఆకుపచ్చ వర్ణ బ్యాడ్జిలు, రిబ్బన్లు ధరించి ఈ వర్గం అభాగ్యుల పట్ల బాసటగా నిలవడం జరుగుతుంది.

మస్తిష్క పక్షవాత రోగ లక్షణాలు, సవాళ్లు:

మస్తిష్క పక్షవాత రుగ్మతతో బాధపడుతున్న రోగులు కూర్చోవడం, పాకడం, నడవడంలో ఇబ్బంది పడతారు. వీరిలో కండరాలు గట్టిపడడం వల్ల శరీర కదలికల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ రుగ్మత ఫలితంగా శరీర అవయవాల సమన్వయ లోపాలు కలిగి నడవడంలో ఇబ్బందులు, తరుచుగా పడిపోవడం, అడుగులు వేయడంలో అవస్థలు, మాటాల్లో స్పష్టత లోపాలు, నమలడంలో సమస్యలు, ఆహారం మింగడంలో ఇబ్బందులు కలుగుతాయి. శరీర కదలికల సమస్యలు, సంభాషణల్లో అవరోధాలు, విద్యార్జనలో పరిమితులు, ఉద్యోగాలు చేయడంలో అవరోధాలు, సామాజిక వివక్షలు లాంటి సవాళు ఎదురవుతాయి. మస్తిష్క పక్షవాత ఉపశమన చికిత్సలు, పునరావాసాల కల్పనకు ఫిజియోథెరపీ, అక్కుపేషనల్ థెరపీ, స్పీచ్ థెరపీ, ఔషధ చికిత్స, పలు విధాల సహాయ కార్యక్రమాలు లాంటివి అందుబాటులో ఉన్నాయి.

ప్రపంచ మస్తిష్క పక్షవాత దినం వేదికగా అవగాహన, నిధుల సేకరణ, కార్యశాలలు, సదస్సులు, ఎన్‌జిఓల సహకారాలతో ఈ వర్గ ప్రజలకు బాసటగా నిలుస్తూ వారి అభ్యున్నతికి కృషి నిరంతరం కొసాగాలని కోరుకుందాం. మెదడు పక్షవాత రోగులను అక్కున చేర్చుకొని ఉనరావాస కేంద్రాల ద్వారా ఉపశమన చర్యలు తీసుకుందాం. వీరి కుటుంబాలకు మేం మీతో ఉన్నామనే ధైర్యాన్ని అందిద్దాం. మస్తిష్క పక్షవాతం రాకుండా ప్రసవ సమయాల్లో తగు జాగ్రత్తలు తీసుకుందాం.



-మధుపాలీ
9949700037

# ఏ వ్యక్తి, సంస్థ లేదా ప్రాంతమైనా వెనకబడకుండా చూడటంలోనే నిజమైన స్థిరత్వం దాగుంది: ఉపరాష్ట్రపతి

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 5:ఈ రోజు న్యూఢిల్లీలో "మారుతున్న యుగంలో స్థిరత్వం'' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్న అయిదో కౌటిల్య ఆర్థిక సదస్సులో ఉపరాష్ట్రపతి శ్రీ సీపీ రాధాకృష్ణన్ ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విధాన రూపకర్తలు, ఆర్థికవేత్తలు, విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు, ఇతర విశిష్ట అతిథులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచ పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో పటిష్టమైన, సమ్మిళితమైన, స్పందించే ఆర్థిక విధానాల ఆవశ్యకత గురించి వివరించారు.

ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ (ఐఈజీ) విశిష్టత గురించి ఉపరాష్ట్రపతి వివరించారు. ప్రొఫెసర్ వీకేఆర్‌వీ రావు నేతృత్వంలో 1952లో ఈ సంస్థ ప్రారంభమైందని, అప్పటి నుంచి భారతదేశ అభివృద్ధి ప్రస్థానంతో సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉందని ఉపరాష్ట్రపతి అన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పటిష్టమైన విధానాలు రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సరళంగా, స్పందించేలా విధానాలు ఉండాలని తెలియజేశారు. నిరంతరం మార్పులు చోటు చేసుకుంటున్న సమయంలో ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకోవాలని శ్రీ సీపీ రాధాకృష్ణన్ సూచించారు. ప్రజాస్వామ్యంలో చర్చలు, వాదోపవాదాలు అంతర్భాగమన్నారు. అయితే అందరి ఆమోదం పొందే నిర్ణయాలకు అవి మార్గం చూపాలన్నారు. స్వేచ్ఛాయుతమైన, పారదర్శకమైన చర్చ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని... హక్కులు, బాధ్యతలు రెండూ సమన్వయంతో సాగాలని రాజ్యసభ ఛైర్మన్‌గా స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యం, అభివృద్ధి కలసి ప్రయాణించగలవని భారత్ నిరూపించిందని ఉపరాష్ట్రపతి వెల్లడించారు. ప్రజాస్వామ్య నియమాలతోనే భారతదేశం ఆర్థిక వృద్ధిని, సమ్మిళిత ప్రగతిని సాధించిందని తెలియజేశారు. అదే సమయంలో ఏకాభిప్రాయ నిర్మాణం... ఆర్థిక సంస్కరణలను మరింత పటిష్టంగా, సుస్థిరంగా మార్చిందని వివరించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు అవసరమైన ముఖ్యమైన పునాదిని ఈ అనుభవం అందిస్తుందన్నారు.

సామాజిక స్థిరత్వం నుంచి ఆర్థిక స్థిరత్వాన్ని వేరు చేయలేమని ఉపరాష్ట్రపతి స్పష్టం చేశారు. ఆర్థిక సమ్మిళిత్వాన్ని, పారదర్శకతను, వ్యవస్థీకరణను బలోపేతం చేయడంలో జేఏఎం త్రయం, ప్రత్యక్ష నగదు బదిలీ, జీఎస్టీ కీలకపాత్ర పోషించాయని ఉపరాష్ట్రపతి అన్నారు. 2026 ఆగస్టు నాటికి 590 మిలియన్లకు పైగా జన్‌ధన్ ఖాతాలను తెరిచారని వెల్లడించారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లు 2017లో 6.65 మిలియన్ల నుంచి 2026 మే నాటికి 16.5 మిలియన్లకు పెరిగాయని కూడా తెలియజేశారు.

ప్రజలను వ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడంతో పాటు వారు కూడా సంపదను సృష్టించేలా, ఆదాయాన్ని పొందేలా, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహించాలని శ్రీ సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 100 మిలియన్లకు పైగా మహిళలకు సుమారు 9.2 మిలియన్ల స్వయం సహాయక బృందాలు అందిస్తున్న తోడ్పాటు గురించి, 34.6 మిలియన్లకు పైగా లఖ్‌పతి దీదీల గురించి ఆయన వివరించారు. మహిళా సాధికారత దశ నుంచి మహిళా నేతృత్వంలో అభివృద్ధి దిశగా మారిన భారత్ ప్రయాణాన్ని విద్య, ఆర్థిక రంగాల్లో క్రమంగా పెరుగుతున్న మహిళల భాగస్వామ్యం సూచిస్తోందని తెలియజేశారు.

కేవలం బోర్డు రూములు, ఆర్థిక విపణులతోనే స్థిరత్వం సాధ్యం కాదని ఉపరాష్ట్రపతి అన్నారు. గ్రామంలోని మహిళకు కూడా బ్యాంకు ఖాతా ఉండి, ప్రభుత్వ ప్రయోజనాలను నేరుగా పొందుతూ, వ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశించినప్పుడే, ఓ స్వయం సహాయక బృందాన్ని వ్యాపార సంస్థగా మార్చినప్పుడే నిజమైన స్థిరత్వం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కడు పేదరికం నుంచి 250 మిలియన్ల మంది భారతీయులు బయటపడటాన్ని చారిత్రక విజయంగా ఆయన వర్ణించారు. భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో ప్రతి రాష్ట్రం, ప్రతి జిల్లా, ప్రతి గ్రామం సమాన భాగస్వామ్యాన్ని పంచుకోవాలన్నారు.

విస్తృత పరిశోధన, సంస్థాగత భాగస్వామ్యాలకు శ్రీ సీపీ రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ గ్రోత్ మధ్య సహకారాలను ఆయన స్వాగతించారు. విస్తరిస్తున్న భారతదేశ వాణిజ్య ఒప్పందాలతో పాటుగా ఇలాంటి భాగస్వామ్యాలు పరిశోధనను, విద్యను, ఆవిష్కరణలను, ఔత్సాహిక పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తాయన్నారు.

మార్పును వ్యతిరేకించడం కాకుండా... దానిని విశ్వాసంతో, సమ్మిళిత్వంతో, సామూహిక స్ఫూర్తితో స్వీకరించినప్పుడు మాత్రమే భారత్ స్థిరత్వం సాధిస్తుందంటూ ఉపరాష్ట్రపతి తన ప్రసంగాన్ని ముగించారు. అయిదో కౌటిల్య ఆర్థిక సదస్సులో చేపట్టే చర్చలు 2047 నాటికి వికసిత్ భారత్‌ను సాధించాలనే దేశ లక్ష్యానికి అర్థవంతంగా తోడ్పడతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు.ఐఈజీ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ అధ్యక్షులు శ్రీ ఎన్‌కే సింగ్, ఐఈజీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఛైర్మన్ డాక్టర్ మైఖేల్ దేబబ్రత పాత్ర, ఇతర విశిష్ట అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముత్యంపేట 2వ వార్డులో రెండో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి



ఆదిలాబాద్, అక్టోబర్ 5:ముత్యంపేట గ్రామపంచాయతీ పరిధిలోని 2వ వార్డులో రెండో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కుడిమెత తిరుపతి సోమవారం దండెపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న ఒకే ఒక్క పోలింగ్ కేంద్రం కారణంగా ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఓటర్ల సంఖ్య పెరగడంతో ఒకే కేంద్రంపై అధిక భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు. ముత్యంపేటలో ఓటర్ల సంఖ్య గణనీయంగా ఉండడంతో పాటు, ఎన్నికల సమయంలో ఒకే పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలు భారీ సంఖ్యలో గుమిగూడుతున్నారని తెలిపారు. దీంతో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకోవడానికి గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రెండో పోలింగ్ కేంద్రం ఏర్పాటు విషయంలో ఇకపై ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణ నిర్ణయం తీసుకోవాలని వార్డు ప్రజలు సైతం విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణికి గైర్హాజరైతే కఠిన చర్యలు..

### ప్రజావాణి నోడల్ అధికారి పావని

ఆదిలాబాద్, అక్టోబర్ 5: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరయ్యే అధికారులపై కఠిన చర్యలు తప్పవని ప్రజావాణి నోడల్ అధికారి, ఊట్కూర్ ఎంపీడీవో పావని హెచ్చరించారు. సోమవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.

ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతో ప్రజావాణికి వస్తున్నందున సంబంధిత శాఖల అధికారులు తప్పని సరిగా కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులను స్వీకరించాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రజావాణికి గైర్హాజరయ్యే అధికారుల వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేస్తామని పావని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

**నాలుగు రెవెన్యూ ఫిర్యాదులు**

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా సత్వర పరిష్కారం చూపడమే ప్రజావాణి ప్రధాన ఉద్దేశమని ఎంపీడీవో పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి నాలుగు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్, డాక్టర్ సంతోషి, వార్డెన్ అనిత, గృహ నిర్మాణ శాఖ ఏఈ ప్రేమ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ దివస్ 2026 సందర్భంగా ప్రత్యేక గ్రామ సభ కార్యక్రమానికి నేతృత్వం వహించిన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 5:గుజరాత్‌లోని నవ్‌సారి జిల్లా చిక్లీ బ్లాక్‌లోని మజిగావ్ గ్రామంలో 2026 అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివస్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో కేంద్ర మంత్రి శ్రీ సీఆర్ పాటిల్ పాల్గొన్నారు. ఈ ప్రత్యేక గ్రామసభకు గుజరాత్ ప్రభుత్వ మంత్రి శ్రీ నరేశ్ పటేల్, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) సంయుక్త కార్యదర్శి, మిషన్ డైరెక్టర్, శ్రీమతి ఐశ్వర్య సింగ్, జిల్లా కలెక్టర్, జిల్లా అభివృద్ధి అధికారి, రాష్ట్ర, జిల్లా పరిపాలనకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ప్రత్యేక గ్రామసభ సందర్భంగా పారిశుధ్య కార్మికులను కేంద్ర మంత్రి సత్కరించారు. పరిశుభ్రతను కేవలం ఒక్కరోజు నిర్వహించే ప్రచార కార్యక్రమంగా కాకుండా, సమష్టి సంకల్పంగా మార్చుకోవాలని, దానిని మన దైనందిన జీవితం, ప్రవర్తన, సమష్టి బాధ్యతలో అంతర్భాగంగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. "మనం చెత్త వేయకూడదు, ఇతరులు కూడా చెత్త వేయకుండా చూడాలి" అనే సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆయన అన్నారు.

'స్వాతంత్ర్యం'తో పాటు 'స్వచ్ఛత'కు మహాత్మా గాంధీ ఇచ్చిన ప్రాధాన్యతను కేంద్రమంత్రి గుర్తుచేశారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో స్వచ్ఛత కోసం అత్యంత విస్తృతమైన కార్యక్రమాలు చేపట్టామని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా స్వచ్ఛ భారత్ మిషన్ రూపంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన జన్ ఆందోళన్ (ప్రజా ఉద్యోమం) గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులను పూర్తిగా మార్చివేసిందని తెలిపారు. స్వచ్ఛ భారత్ కోసం కొనసాగుతున్న ఈ ప్రజా భాగస్వామ్యం క్షేత్రస్థాయిలో మిషన్‌ను ముందుకు నడిపిస్తోందని పేర్కొన్నారు.

ప్రత్యేక గ్రామసభలో ఇతర అంశాలతో పాటు స్వచ్ఛతా హీ సేవా (ఎస్‌హెచ్‌ఎస్) 2026 సాధించిన పురోగతి, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు 2026, గ్రామపంచాయతీ స్థాయిలో నిర్వహించే వార్షిక డిజిటల్ స్వీయ మూల్యాంకన వ్యవస్థ 'స్వచ్ఛ సేవా ఆంకలన్'పై చర్చలు జరిగాయి. స్వచ్ఛ సేవా ఆంకలన్‌పై సంయుక్త కార్యదర్శి, మిషన్ డైరెక్టర్ (జేఎస్,ఎండీ) ప్రజెంటేషన్ ఇచ్చారు.

అంతకుముందు కేంద్ర మంత్రి గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన "వ్యర్థాల నుంచి కళాఖండాలు'' ప్రదర్శనను సందర్శించారు. పనికిరాని వస్తువులను సృజనాత్మకంగా పునర్వినియోగించడాన్ని ఈ ప్రదర్శన ద్వారా చూపించారు. తద్వారా సమాజంలో బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణ విధానాలను ప్రోత్సహించే సందేశాన్ని అందించారు.

'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమం కింద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి శ్రీ సీఆర్ పాటిల్, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) సంయుక్త కార్యదర్శి, మిషన్ డైరెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం ప్రముఖులు, గ్రామసభలో పాల్గొన్నవారు కలిసి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు.

2026 అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివస్ సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా 2026లో కీలక కార్యక్రమంగా దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. స్థానిక పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన చర్యలను సమీక్షించేందుకు గ్రామపంచాయతీలు, గ్రామీణ సమాజాలకు ఈ గ్రామసభలు వేదికగా నిలిచాయి. ఎస్‌హెచ్‌ఎస్ 2026 ఫలితాలను చర్చించడం, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2026కు అనుగుణంగా వ్యర్థాలను నాలుగు రకాలుగా వేరు చేసే విధానం అమలు స్థితిని సమీక్షించడం, అధిక పరిమాణంలో వ్యర్థాలను ఉత్పత్తి చేసే సంస్థలు, వ్యక్తులను గుర్తించి నమోదు చేయడం, ఓడీఎస్ ప్లస్ (మోడల్) గ్రామపంచాయతీల్లో స్వచ్ఛ సేవా ఆంకలన్‌పై చర్చించడం వంటి అంశాలు ఇందులో చేపట్టారు.

ప్రత్యేక గ్రామసభ ద్వారా లోటుపాట్లను గుర్తించి, అవసరమైన చర్యలను పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల్లో, ముఖ్యంగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల్లో (జీపీడీపీ) సమగ్రపరచేందుకు ఒక అవకాశాన్ని, వేదికను అందించింది. తద్వారా క్షేత్రస్థాయిలో సమన్వయంతో కార్యక్రమాలను అమలు చేయడానికి వీలు కలుగుతుంది.

వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలు, పారిశుధ్య కార్యక్రమాల్లో డీడీడబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

దాద్రా, నగర్ హవేలీలోని సాయిలీ గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో డీడీడబ్ల్యూఎస్ డిప్యూటీ సెక్రటరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా 2026, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2026పై చర్చలు జరిగాయి. స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయడంతో పాటు పారిశుధ్య కార్మికులను సత్కరించారు. ఈ పర్యటనలో మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) సందర్శన, 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమం కింద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడం కూడా నిర్వహించారు.

జార్ఖండ్‌లోని రాంచీ జిల్లా నామ్‌కుమ్ బ్లాక్, సిధియో గ్రామపంచాయతీ పరిధిలోని పిందర్‌కోమ్ గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో డీడీడబ్ల్యూఎస్ డిప్యూటీ సెక్రటరీ పాల్గొన్నారు. ఈ గ్రామసభలో స్వచ్ఛ సేవా ఆంకలన్ ముసాయిదా, గుర్తించిన లోటుపాట్లను పరిష్కరించే ప్రక్రియపై చర్చించారు. పారిశుధ్య కార్మికులను సత్కరించడం, స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయడం, 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమం కింద మొక్కలు నాటడం, పారిశుధ్య మౌలిక వసతుల పరిశీలన వంటి కార్యక్రమాలు కూడా చేపట్టారు.

హర్యానా పల్వాల్ జిల్లాలోని పల్వాల్ బ్లాక్‌లోని రతీపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో డీడీడబ్ల్యూఎస్ డిప్యూటీ సెక్రటరీ పాల్గొన్నారు. ఈ పర్యటనలో మొక్కలు నాటే కార్యక్రమం, వ్యర్థాల వేరు చేసే షెడ్ పరిశీలన, స్వచ్ఛ సేవా ఆంకలన్, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు 2026, స్థానిక పారిశుధ్య కార్యక్రమాలపై ప్రజలతో చర్చలు జరిగాయి.

మధ్యప్రదేశ్‌లోని భోపాల్ జిల్లాలోని ఫాండా బ్లాక్‌లోని ముగలియా హాట్, జిర్నియా గ్రామపంచాయతీల్లో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలకు డీడీడబ్ల్యూఎస్ అసిస్టెంట్ అడ్వైజర్ హాజరయ్యారు. గ్రామసభల సందర్భంగా పాల్గొన్నవారు స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛతా హీ సేవా 2026, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు 2026, స్వచ్ఛ సేవా ఆంకలన్‌పై చర్చించారు. ఈ పర్యటనలో మొక్కలు నాటే కార్యక్రమం, వ్యర్థాల విభజన కేంద్రం పరిశీలన కూడా చేపట్టారు.

# సింగరేణి లాభాలు ప్రకటించాలి.. 36% వాటా ఇవ్వాలి

### దసరాలోపు లాభాల వాటా చెల్లించకపోతే ప్రజాభవన్ ముట్టడి: టీబీజీకేఎస్ హెచ్చరిక

కరీంనగర్, అక్టోబర్ 5: సింగరేణి బొగ్గు పరిశ్రమకు సంబంధించి 2025?26 ఆర్థిక సంవత్సర వార్షిక లాభాలను ప్రకటించడంలో జరుగుతున్న జాప్యంపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న సింగరేణి కార్మికులు సాధించిన లాభాల వివరాలను తక్షణమే వెల్లడించాలని, దసరా పండుగలోపు లాభాల వాటాను చెల్లించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి డిమాండ్ చేశారు.

సోమవారం గోదావరిఖని సింగరేణి ఏరియా వర్క్‌షాప్, రెండో బొగ్గు గని వద్ద వేర్వేరుగా నిర్వహించిన సమావేశాల్లో కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దసరా పండుగ లోపు కార్మికులకు లాభాల వాటా చెల్లించడం సింగరేణిలో ఆనవాయితీగా కొనసాగుతోందని పేర్కొన్నారు. మరో పక్షం రోజుల్లో దసరా పండుగ ఉన్నందున సంస్థ సాధించిన లాభాలను వెంటనే ప్రకటించి, 36 శాతం లాభాల వాటాను కార్మికులకు చెల్లించాలని డిమా ండ్ చేశారు.

లాభాల వివరాలను తక్షణమే ప్రకటించకపోతే కార్మికులతో కలిసి ప్రజాభవన్‌ను ముట్టడిస్తామని మాదాసి రామమూర్తి హెచ్చరించారు. సింగరేణి కార్మికుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు, మంత్రులు చొరవ తీసుకుని ముఖ్యమంత్రితో మాట్లాడి లాభాల వాటా ప్రకటన, చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా చెప్పుకునే నాయకులు ఈ విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

# కాంగ్రెస్‌లోకి ఉపసర్పంచ్, వార్డు సభ్యులు

కరీంనగర్, అక్టోబర్ 5: పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ లక్ష్మితో పాటు పలువురు వార్డు సభ్యులు, వారి అనుచరులు సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఃఈ సందర్భంగా విజయరమణారావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కారంగుల రమేష్, మాజీ ఉపసర్పంచ్ ఆర్కుటి సంతోష్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నామా నరసింహారావు సేవలు అభినందనీయం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 5:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జూనియర్స్ కబడ్డీ పోటీల సందర్భంగా సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు నామా నరసింహారావు చేస్తున్న క్రీడా సేవలను ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అభినందించారు.సూర్యాపేట జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి అవసరమైన ప్రోత్సాహం, శిక్షణ, సహాయ సహకారాలు అందిస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దేందుకు నామా నరసింహారావు చేస్తున్న కృషి అభినందనీయమని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, వారి ప్రతిభను వెలికితీసి సూర్యాపేట జిల్లా కబడ్డీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో పాటు, జిల్లా జట్టును అగ్రస్థానంలో నిలిపేందుకు నామా నరసింహారావు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ, కబడ్డీ క్రీడ ద్వారా ఎంతోమంది క్రీడాకారులకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు చేస్తున్న సేవలు మరింత మంది యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తాయని ఆది శ్రీనివాస్ అన్నారు.

# జల్ అర్పణ్ మాడ్యూల్ ద్వారా ప్రాంతీయ భాషల్లో రూపొందించిన హర్ ఘర్ జల్ సర్టిఫికెట్లు... తొలిసారిగా గ్రామ పంచాయతీలకు జారీ

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 5:గాంధీ జయంతి, రాష్ట్రాలు, యూటీల్లో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభల సందర్భంగా 1,850కి పైగా గ్రామ పంచాయతీలు, గ్రామాలు 'జల్ అర్పణ్' కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఇది జల్ జీవన్ మిషన్ 2.0కు సంబంధించిన కీలక సంస్కరణ. ఇది గ్రామీణ తాగునీటి వ్యవస్థల నిర్వహణ బాధ్యతను పూర్తిగా సమాజానికి అప్పగిస్తుంది. పూర్తయిన గ్రామీణ నీటి సరఫరా పథకాలను గ్రామ పంచాయతీలకు, గ్రామ నీటి సరఫరా, పారిశుద్ధ్య కమిటీలకు (వీడబ్ల్యూఎస్‌సీలు) అధికారికంగా అప్పగిస్తుంది. అంతేకాక ఇది మిషన్ దృష్టిని సమాజ-నేతృత్వంలోని నిర్వహణ, తాగునీటి సేవల సుస్థిర పంపిణీ దిశగా మళ్లించటాన్ని ప్రతిబింబిస్తుంది.

తొలిసారిగా గ్రామ పంచాయతీలు, గ్రామాలకు జల్ అర్పణ్ మాడ్యూల్ ద్వారా ప్రాంతీయ భాషల్లో రూపొందించిన హర్ ఘర్ జల్ సర్టిఫికెట్ల జారీని సులభతరం చేసింది. అర్హత గల గ్రామ పంచాయతీలు, గ్రామాల కోసం మొత్తం 346 హర్ ఘర్ జల్ సర్టిఫికెట్లను ప్రాంతీయ భాషల్లో రూపొందించి, జారీ చేశారు. ఇది ధ్రువీకరణ ప్రక్రియను మరింత సులువుగా, ప్రజలకు చేరువయ్యేలా చేయటమే కాక తాగునీటి సేవలపై స్థానిక సమాజానికి యాజమాన్య హక్కును మరింత బలోపేతం చేసింది.

జల్ అర్పణ్ మాడ్యూల్ ద్వారా హిందీ, ఇంగ్లీష్‌తో పాటు అస్సామీ, బెంగాలీ, బోడో, గుజరాతీ, కన్నడ, కాశ్మీరీ, కొంకణి, మలయాళం, మణిపురి, మరాఠీ, నేపాలీ, ఒడియా, పంజాబీ, సంస్కృతం, తమిళం, తెలుగు, ఉర్దూ వంటి మరో 17 ప్రాంతీయ భాషల్లో 'హర్ ఘర్ జల్' సర్టిఫికెట్లను పొందే సదుపాయం ఇప్పుడు అందుబాటులో ఉంది. దీనివల్ల ప్రజలు సొంత భాషలోనే కార్యక్రమ సమాచారాన్ని, ధ్రువీకరణ పత్రాలను సులభంగా పొందగలుగుతున్నారు.

గ్రామీణ భారతదేశంలో 'జల్ అర్పణ్' వేడుకల్లో గ్రామ పంచాయతీలు, గ్రామ నీటి, పారిశుద్ధ్య కమిటీలు, ఫ్రంట్‌లైన్ సిబ్బంది, మహిళా స్వచ్ఛంద కార్యకర్తలు, కమ్యూనిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్దేశిత ట్రయల్ రన్ కాలం విజయవంతంగా ముగిసిన తర్వాత పూర్తయిన గ్రామీణ నీటి సరఫరా పథకాలను... వాటి నిర్వహణ, సంరక్షణ, దీర్ఘకాలిక మనుగడ కోసం గ్రామ పంచాయతీలకు, వీడబ్ల్యూఎస్‌సిలకు అధికారికంగా అప్పగించారు. పలు గ్రామాల్లో జల్ సంకల్ప్, జల్ బంధన్, ఫీల్డ్ టెస్ట్ కిట్ల (ఎఫ్‌టీకేల) ద్వారా నీటి నాణ్యత పరీక్షలపై ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు, సమాజం కోసం పాటుపడిన వారిని అభినందించటం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సురక్షితమైన, విశ్వసనీయమైన తాగునీటి సేవలను అందించేందుకు వీలుగా రాష్ట్రాలు, యూటీల్లో నీటి నాణ్యత పరిశీలన, పర్యవేక్షణ కార్యక్రమాలతో పాటు వర్షాకాలం తర్వాత నీటి వనరుల నాణ్యత పరీక్షలను కూడా చేపట్టారు. మహిళల క్రియాశీల భాగస్వామ్యంతో కమ్యూనిటీ ఆధారిత నీటి నాణ్యత పర్యవేక్షణ మరింత బలపడుతోంది.

జల్ జీవన్ మిషన్ 2.0 సుజలం భారత్ ద్వారా డిజిటల్ పాలన, ఆస్తుల నిర్వహణను బలోపేతం చేస్తున్నారు. దీనిలో భాగంగా నీటి సరఫరా ఆస్తులు, పైపుల ద్వారా నీటిని అందించే వనరులను జియోట్యాగింగ్ చేస్తున్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 700 వనరులతో సహా 2,691 నీటి సరఫరా ఆస్తులను జియోట్యాగింగ్ చేశారు. ఈ ప్రయత్నాలు గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థల మెరుగైన ప్రణాళిక, పర్యవేక్షణ, దీర్ఘకాలిక సుస్థిరతకు తోడ్పడటమే కాక, తాగునీటి ఆస్తులకు సంబంధించి సమగ్రమైన డిజిటల్ జాబితా తయారీకి సహాయపడుతున్నాయి.

దేశ నీటి భద్రత, స్వావలంబన ప్రయాణంలో భాగంగా, ప్రస్తుతం జల్ జీవన్ మిషన్ ద్వారా దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో 15.96 కోట్లకు పైగా కుటుంబాలకు తాగునీటి కోసం నల్లా కనెక్షన్లను ఇచ్చారు. ఈ ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం, ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రత్యేకంగా జల్ అర్పణ్ డిజిటల్ మాడ్యూల్‌ను తాగునీటి, పారిశుద్ధ్య శాఖ అభివృద్ధి చేసింది. పథకం అప్పగింతకు సంబంధించిన డిజిటల్ రికార్డును ఈ మాడ్యూల్ అందిస్తుంది. గ్రామీణ తాగునీటి వ్యవస్థల నిర్వహణలో గ్రామ పంచాయతీల నాయకత్వాన్ని బలపరుస్తుంది. ప్రతి గ్రామీణ కుటుంబానికి సురక్షితమైన, తగినంత, విశ్వసనీయమైన తాగునీటి సేవలు నిరంతరం అందేలా చూసేందుకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, గ్రామ పంచాయతీలు, స్థానిక కమ్యూనిటీల భాగస్వామ్యంతో పనిచేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.

తాగునీటి సేవలను స్థిరంగా కొనసాగించటంలో, దీర్ఘకాలిక నీటి భద్రతను నిర్ధారించటంలో గ్రామ పంచాయతీలు, గ్రామ సంఘాలు కీలక పాత్ర పోషిస్తూ మహాత్మాగాంధీ ప్రతిపాదించిన సామాజిక భాగస్వామ్యం, స్థానిక స్వపరిపాలన, ఉమ్మడి బాధ్యత ఆదర్శాలను జల్ అర్పణ్ ప్రతిబింబిస్తుంది.

# డిసెంబర్-2029 నాటికి మాదకద్రవ్యాల ముఠాలను అంతం చేసేందుకు కట్టుబడి ఉన్న మోదీ ప్రభుత్వం

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 5:మాదకద్రవ్యాల అక్రమ రవాణా కీలక సూత్రధారి నవ్‌ప్రీత్ సింగ్‌ను టర్కీ నుంచి భారత్‌కు రప్పించటంలో చరిత్రాత్మక ఘట్టాన్ని నమోదు చేసిన భద్రతా ఏజెన్సీలను కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా అభినందించారు.

సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా ఇలా పేర్కొన్నారు. "నవాబ్ విర్క్ అనే నకిలీ పేరుతో టర్కీ పౌరసత్వాన్ని పొందిన నవ్‌ప్రీత్ సింగ్ కుట్రలను ఛేదించి, మోదీ ప్రభుత్వం చరిత్రాత్మక ఘట్టాన్ని నమోదు చేసింది. అతన్ని టర్కీ నుంచి బహిష్కరించేలా చేసి, భారత్‌కు రప్పించింది. నకిలీ గుర్తింపు ముసుగులో తలదాచుకున్న అతను, అఫ్ఘానిస్తాన్ నుంచి భారత్‌కు హెరాయిన్, మెథాంఫెటమైన్‌ను అక్రమంగా రవాణా చేస్తున్నాడు. మన భద్రతా ఏజెన్సీలు అతడి అడుగుజాడలను పసిగట్టి, అసలు గుర్తింపును వెలికితీసి, అతను బహిష్కరణకు గురయ్యేలా చేశాయి. నేడు అతడిని భారత్‌కు రప్పించి డ్రగ్స్ అక్రమ రవాణా, ఇతర నేరాల కేసులకు సంబంధించి జైల్లో పెట్టారు. ఈ విజయం సాధించిన ఏజెన్సీలన్నింటికీ అభినందనలు. డిసెంబర్- 2029 నాటికి మాదకద్రవ్యాల అక్రమ రవాణా ముఠాలను పూర్తిగా అంతం చేయటమే మోదీ ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు.

పరారైన నేరస్థులను దేశానికి రప్పించేందుకు మోదీ ప్రభుత్వం సమన్వయ ప్రచారాన్ని ప్రారంభించింది. 2019 నుంచి 2026 ఆగస్టు నాటికి మొత్తం 36 దేశాల నుంచి 288 మంది పరారైన నేరస్థులను భారత్‌కు రప్పించింది.

పరారైన నిందితులను వెనక్కి తీసుకువచ్చేందుకు గత ప్రభుత్వాలకు రాజకీయపరమైన శక్తి లేదు. నేరస్థుల అప్పగింతను 'జాతీయ ప్రాధాన్యత'గా మోదీ ప్రభుత్వం మార్చింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దూరదృష్టికి అనుగుణంగా కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా... పరారైన నేరస్థులపై త్రిముఖ వ్యూహాలైన ప్రపంచ దేశాలతో సత్సంబంధాలు, బలమైన సమన్వయం, క్రియాశీల దౌత్యనీతి గురించి వివరించారు. దేశ సార్వభౌమాధికారం, ఆర్థిక స్థిరత్వం, శాంతిభద్రతలు, జాతీయ భద్రతతో పరారైన నేరస్థుల సమస్య ముడిపడి ఉంటుందని శ్రీ అమిత్ షా అన్నారు.

2019లో ఎన్ఐఏ (సవరణ) చట్టం, యూఏపీఏ (సవరణ) చట్టాలను మోదీ ప్రభుత్వం ఆమోదించింది. దీనితో 2020 నుంచి పరారై విదేశాల్లో ఉన్న నిందితులను భారత్‌కు రప్పించే ప్రక్రియను ప్రత్యేక మిషన్‌గా చేపట్టింది. ఫలితంగా, చట్టవిరుద్ధమైన సంస్థలపై మాత్రమే నిఘాను పరిమితం చేయకుండా, విదేశాల్లో ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు, హ్యాండ్లర్లు, నిధుల సేకరణ వ్యవస్థలు, వారికి సహకారం అందిస్తున్న వ్యవస్థల దిశగా చర్యల పరిధిని విస్తరించారు. ఇది పరారీలో ఉన్న వారిపై నిఘా పెట్టటంలో, వారి వ్యవస్థలను కూల్చివేయటంలో భారత్ సామర్థ్యాన్ని గణనీయంగా బలోపేతం చేసింది.

భారత్, ప్రపంచ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థల మధ్య సమన్వయం, అనుసంధానం, సమాచార భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా 2025 జనవరిలో 'భారత్‌పోల్' ప్రారంభించారు. సీబీఐ, రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయాలు (ఇంటర్‌పోల్ లైజన్ ఆఫీసర్లు - ఐఎల్ఓలు), జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయాలను అనుసంధానించటం ద్వారా భారత్‌పోల్ సమగ్ర సమాచార మౌలిక సదుపాయాలను కల్పించింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర, కేంద్ర సంస్థలకు చెందిన 1,400లకు పైగా యూనిట్లు ఈ ఏ ో ం ్ట ల ్ తో అనుసంధానమయ్యాయి. తద్వారా సమాచారాన్ని సులభంగా సేకరించవచ్చు. ఫలితంగా సీబీఐ, ఇతర లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థల మధ్య సమాచార మార్పిడికి పట్టే సమయం గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం సీబీఐ కోరిన సమాచారాన్ని ఇతర లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలు సాధారణంగా 10 నుంచి 20 రోజుల్లోపు, కొన్ని సందర్భాల్లో 3 నుంచి 10 రోజుల్లోపు అందిస్తున్నాయి. ఇది విచారణలు, అప్పగింత సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరిచింది.

మనీలాండరింగ్ నిరోధక చట్టాన్ని (పీఎంఎల్ఏ) మోదీ ప్రభుత్వం మరింత కఠినంగా అమలు చేస్తోంది. దీనిద్వారా మోదీ ప్రభుత్వం 2019-2026 మధ్య కాలంలో పరారీలో ఉన్న నేరస్థులకు సంబంధించిన రూ. 17,874 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది.

గత మూడేళ్లలో పరారీలో ఉన్న 401 మంది నేరస్థులపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. జూలై 2026 నాటికి 182 రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి.

# చిన్నారుల భద్రతపై అవగాహనకు 'మాట్లాడే బొమ్మ'.

**మంచి స్పర్శ, చెడు స్పర్శను సులభంగా వివరించే బొమ్మను ఆవిష్కరించిన :: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



ములుగు, అక్టోబర్ 5:(నేటినిజం ప్రతినిధి): చిన్నారులకు మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను సులభంగా వివరించేందుకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సమకూర్చిన 'మాట్లాడే బొమ్మ'ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆవిష్కరించారు.

సోమవారం కలెక్టర్ తన కార్యాలయ గదిలో బొమ్మ పనితీరును పరిశీలించారు. బొమ్మ శరీరంలోని నిర్దేశిత భాగాలను తాకినప్పుడు మంచి స్పర్శ, చెడు స్పర్శ గురించి ఎలా వివరిస్తుందో బాలల పరిరక్షణ విభాగం అధికారులు ప్రత్యక్షంగా చూపించారు. చిన్నారులకు అవగాహన కల్పించేందుకు బొమ్మ ఉపయోగకరంగా ఉందని కలెక్టర్ అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు తమ భద్రతపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మాట్లాడే బొమ్మను పాఠశాలల్లో నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో ఉపయోగించాలని సూచించారు. అసౌకర్యం కలిగించే స్పర్శ, వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేసేలా చిన్నారుల్లో ధైర్యాన్ని పెంపొందించాలన్నారు. బాల్యవివాహాల నివారణ, బాలల పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనలు, జిల్లా న్యాయమూర్తి ఆదేశాల మేరకు మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా రెండు మాట్లాడే బొమ్మలను సమకూర్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఒకదాన్ని జిల్లా కోర్టుకు అందించనున్నట్లు, మరోదాన్ని బాల రక్ష భవన్‌లో ఉంచనున్నట్లు వివరించారు.

జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పాఠశాలల్లో, ఇతర అవగాహన సదస్సుల్లో ఈ బొమ్మను ఉపయోగించనున్నట్లు అధికారులు తెలిపారు. మంచి స్పర్శ, చెడు స్పర్శతో పాటు లైంగిక వేధింపులు, బాల్యవివాహాల నిర్మూలనపై చిన్నారులకు సులభంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ ప్రేమలత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, పరిరక్షణ అధికారి హరికృష్ణ, సోషల్ కోఆర్డినేటర్ సుమన్, సీనియర్ అసిస్టెంట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్య

**రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల**
**రెండున్నరేళ్లలో స్కూళ్ల అభివృద్ధికి రూ. 70 కోట్లు**
**ప్రభుత్వ విప్ విజయరమణారావు**



కరీంనగర్, అక్టోబర్ 5: ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లలో విద్యనందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పేర్కొన్నారు. సోమవారం ఎలిగేడు మండలంలోని రాములపల్లి వద్ద రూ. 200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను ప్రభుత్వ విప్ విజయరమణారావు పరిశీలించారు.

ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కుల, మత భేదాలు లేకుండా అన్ని వర్గాల విద్యార్థులు ఒకే వేదికపై నాణ్యమైన విద్యను అభ్యసించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చెస్తోందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత రెండున్నరేళ్లలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ. 70 కోట్లు మంజూరు చేసి పాఠశాల భవనాలు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై తగిన శ్రద్ధ చూపలేదని విమర్శించారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాములపల్లిలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో సుమారు 2,560 మంది విద్యార్థులకు విద్య అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలతో పాటు హాస్టల్, ప్లేగ్రౌండ్, డైనింగ్ హాల్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ స్థాయి పాఠశాలలకు దీటుగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో మధ్యాహ్న భోజనంతోపాటు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. అల్పాహారంతో పాటు వారంలో మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ విద్యార్థులకు కూడా హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన అందిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.

# వైరా మార్కెట్‌లో పెసల కొనుగోలు కేంద్రం..

ఖమ్మం, అక్టోబర్ 5: వైరా వ్యవసాయ మార్కెట్‌లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పెసల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు తెలిపారు.

ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు మాట్లాడుతూ.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కృషి, చొరవతో వైరా వ్యవసాయ మార్కెట్‌లో పెసల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే అధికారికంగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నారని పేర్కొన్నారు.

వైరా నియోజకవర్గ పరిధిలో పెసల సాగు చేస్తున్న రైతులు తమ పంటను మార్కెట్‌లో విక్రయించుకునే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు తమ పెసల పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు విక్రయించుకోవాలని సూచించారు.

# ములుగు మండల బీజేపీ కార్యవర్గ సమావేశం



ములుగు, అక్టోబర్ 5:(నేటినిజం ప్రతినిధి): ములుగు మండల బీజేపీ కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జినుకల కృష్ణాకర్ రావు మాట్లాడుతూ, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి గ్రాడ్యుయేట్‌ను వ్యక్తిగతంగా కలిసి ఎన్‌రోల్‌మెంట్ చేయించే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.

అదేవిధంగా అక్టోబర్ 7వ తేదీ బుధవారం నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా నిర్వహించనున్న కాగడా జ్యోతి ర్యాలీలో బీజేపీ నాయకులు, మండల పదాధికారులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ మండల కార్యవర్గ సమావేశంలో పెగడపల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్ పంచోతుకులపల్లి గ్రామానికి చెందిన సంపత్,సాయి బిజెపి పార్టీలో చేరడం జరిగింది.

ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్,జిల్లా నాయకులు గాదం కుమార్,జగ్గు నాయక్, చుంచు రవి,మండల ప్రధాన కార్యదర్శిలు లకావత్ రాజకుమార్,కుక్కల పవన్ కళ్యాణ్ కార్యదర్శులు బద్దుల లక్ష్మి,వేల్పుకొండ రఘువీర్,యాటసాగర్ బూత్ అధ్యక్షులు కట్టయ్య,యాద.సంపత్, ఒజ్జల కిరణ్ , మేకల రవి భూక్య కిరణ్,రాజేందర్, ఉడుత దేవేందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు రాయపురపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలి.

**రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించాలి.**
**సేవాభావంతో ప్రజలకు చేరువ కావాలి.**
**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

ములుగు, అక్టోబర్ 5: (నేటినిజం ప్రతినిధి): ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, మానవతా సేవలకు రెడ్ క్రాస్ సంస్థ చిరునామాగా నిలవాలని జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు బోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచించారు.

సేవాభావంతో ప్రజలకు చేరువై, జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించాలని అన్నారు.

భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖకు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్‌ను ఆయన కార్యాలయ గదిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపై వారితో చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవతా దృక్పథంతో రెడ్ క్రాస్ కార్యకలాపాలను మరింత క్రియాశీలకంగా నిర్వహించాలని సూచించారు. సహాయం అవసరమైన వారిని గుర్తించి, వారికి సకాలంలో సేవలు అందించేలా క ా ం ా ్య చ ం ణ రూపొందించాలన్నారు. కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ, స్వచ్ఛంద సేవకులను భాగస్వాములను చేసి సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. రక్తదానం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సకాలంలో అందేలా సంబంధిత వైద్య సంస్థలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.

విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ఆరోగ్యం, పరిశుభ్రత, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు.

విపత్తులు, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు స్వచ్ఛంద సేవకులను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ సహాయక కార్యక్రమాల్లో నూతన కమిటీ సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి శిరుప సతీష్ కుమార్, రాష్ట్ర పాలకమండలి సభ్యుడు కొత్తపల్లి ప్రసాదరావు, నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జీఐబీ పునరుత్పత్తి కార్యక్రమంలో ముఖ్యమైన దశ -సంరక్షణ కేంద్రంలో పెంచిన పక్షులను తిరిగి వాటి సహజ ఆవాసాల్లోకి పంపే విధివిధానాలను మెరుగుపరచడంలో తోడ్పాటు

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 5:అంతరించిపోతున్న దశలో ఉన్న బట్టమేక పిట్ట (జీఐబీ)ల పరిరక్షణలో ముఖ్యమైన కార్యక్రమంలో భాగంగా... సంరక్షణ కేంద్రంలో పెరిగిన రెండు బట్టమేక పిట్టలను ఎన్‌క్లోజర్‌లోకి రేపు విడుదల చేస్తారు. జైసల్మేర్‌లోని డెసర్ట్ నేషనల్ పార్కులో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ ప్రక్రియ ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర పర్యావరణ, అటవీ, పర్యావరణ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ భజన్‌లాల్ శర్మ (వర్చువల్ విధానంలో) పాల్గొన్నారు. ఇది రాజస్థాన్ రాష్ట్ర పక్షి అయిన బట్టమేక పిట్టల సంఖ్యను పెంచడానికి పదేళ్లుగా చేపడుతున్న కృషి, అంకితభావం, శాస్త్రీయ అన్వేషణ ద్వారా సాధించిన ఫలితం. రాందేవ్రా, శామ్ వద్ద ఉన్న జీఐబీ కన్జర్వేషన్ బ్రీడింగ్ కేంద్రాన్ని వారు సమీక్షించారు. అలాగే నూతనంగా అభివృద్ధి చేసిన రీవైల్డింగ్ ఏవియరీని ప్రారంభించారు. అలాగే ఈ ప్రాంతంలో జీఐబీ దశాబ్దపు ప్రయాణానికి సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి రాజస్థాన్ రాష్ట్ర అటవీ, పర్యావరణ మంత్రి శ్రీ సంజయ్ శర్మ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం రాజస్థాన్‌లో ప్రారంభమైంది. అనంతరం గుజరాత్‌లో 'జంప్ స్టార్ట్' కార్యక్రమంగా విజయవంతంగా కొనసాగుతోంది. గుజరాత్‌లోని కచ్ వద్ద ఉన్న నాలియా కేంద్రం వద్ద దశలవారీ విడుదల, సంరక్షణ కేంద్రాన్ని కేంద్ర మంత్రి ఇటీవలే సమీక్షించారు. వన్యప్రాణుల సంరక్షణ-పునరుత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయడం నుంచి వాటిని సహజ ఆవాసాల్లోకి తిరిగి పంపించడం, వాటి సంఖ్యను పెంపొందించడం వరకు భారత దేశం చేపడుతున్న జీఐబీ సంరక్షణ కార్యక్రమంలో ముఖ్యమైన మార్పునకు నాందిగా రేపు చేపట్టే పక్షుల విడుదల కార్యక్రమం నిలవనుంది. పక్షులకు మానవుల వల్ల ఎదరయ్యే ఆటంకాలను తగ్గించేందుకు నియంత్రిత విధానంలో దీనిని నిర్వహిస్తున్నారు. అలాగే వాటిని విడుదల చేసే ప్రదేశంలో పరిమిత సంఖ్యలో మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రయోగాత్మకంగా చేపట్టే ఈ విడుదల నుంచి నేర్చుకున్న వాటిని భవిష్యత్తులో చేపట్టే ఈ తరహా కార్యక్రమాల కోసం నిబంధనలను మెరుగుపరిచేందుకు ఉపయోగిస్తారు.

ఈ కార్యక్రమంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి ప్రసంగించారు. రాష్ట్ర పక్షిని తిరిగి అడవిలోకి వదిలే రోజు యావత్ రాజస్థాన్‌కు గర్వకారణమన్నారు. థార్ సాంస్కృతిక వారసత్వంలో భాగమైన జీఐబీని అంతరించిపోతున్న దశ నుంచి తిరిగి పెంపొందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన సమన్వయ ప్రయత్నాల గురించి ఆయన వివరించారు. జీఐబీ సంరక్షణ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నిధుల గురించి, రాష్ట్రవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ విభాగంలో చేపడుతున్న ఇతర విజయవంతమైన కార్యక్రమాల గురించి కూడా ముఖ్యమంత్రి వివరంగా తెలియజేశారు.

జీఐబీ పక్షితో థార్ ఎడారి ప్రాంతం మొత్తానికి భావోద్వేగ పరమైన, సాంస్కృతిక పరమైన అనుబంధం ఉందని శ్రీ భూపేందర్ యాదవ్ తెలియజేశారు. గడచిన దశాబ్దంలో ప్రపంచానికే ఆదర్శంగా మారిన జీఐబీ సంరక్షణ కార్యక్రమానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతే కారణమని కేంద్ర మంత్రి అన్నారు. పక్షిని అడవిలోకి తిరిగి చేర్చే దశకు చేరుకున్న జీఐబీ సంరక్షణ కార్యక్రమం విజయం సాధించేలా కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ, రాష్ట్ర అటవీ విభాగం అధికారులు, డబ్ల్యూఐఐ శాస్త్రవేత్తలు, స్థానిక సమాజాలు చేపట్టిన ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు.

ఈ కార్యక్రమం సాధించే విజయం ద్వారా థార్ ఎడారి ప్రాంతంలోని జీవావరణ వ్యవస్థలో భాగమైన జీవుల్లో ఒకటైన బట్టమేక పిట్ట పరిరక్షణ వల్ల కలిగే ప్రయోజనాల గురించి శ్రీ యాదవ్ వివరించారు. అలాగే స్థానిక సమాజాలకు ఎకోటూరిజం ద్వారా ఆర్థిక ప్రయోజనాలు చేకూరతాయన్నారు. గడ్డిభూముల పరిరక్షణ, భూసార క్షీణతను తటస్థం చేయడం, మధ్య ఆసియా వలస మార్గాల్లో వలస పక్షులకు ముఖ్యమైన విశ్రాంతి ప్రదేశంగా మార్చడంలో జీఐబీకి ఉన్న ప్రాధాన్యాన్ని మంత్రి వివరించారు.

పర్యటనలో భాగంగా ఇంక్యుబేషన్, బ్రీడింగ్ కేంద్రాలను శ్రీ యాదవ్ సమీక్షించారు. ఈ సంరక్షణ కార్యక్రమంలో భాగస్వాములైన అధికారులు, శాస్త్రవేత్తలతో ముచ్చటించారు. రాజస్థాన్ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి, నిర్మాణ సంస్థ (ఆర్ఎస్ఆర్డీసీ) సహకారంతో రాజస్థాన్ అటవీ విభాగం రామ్‌దేవ్రాలోని 160 మీ. x 64 మీ. x 14 మీ.ల కొలతలతో ఉన్న రీవైల్డింగ్ ఏవియరీని నిర్మించింది. దీనికోసం మంత్రిత్వ శాఖకు, డబ్ల్యూఐఐకి చెందిన నిపుణులు, శాస్త్రవేత్తలతో సంప్రదింపుల అనంతరం రాజస్థాన్ ప్రభుత్వం రూ.9.25 కోట్ల నిధులను మంజూరు చేసింది. కృత్రిమ పునరుత్పత్తి విధానంలో పొదిగిన జీఐబీలను తిరిగి అడవుల్లోకి విడుదల చేసేందుకు వీలుగా సన్నద్ధం చేయడానికి అవసరమైన, ఎలాంటి అడ్డంకులు లేని ప్రదేశాన్ని పిల్లర్లు లేకుండా విశాలంగా నిర్మించిన ఈ కేంద్రం అందిస్తుంది. ఎగరడానికి అవసరమైన కండరాలను బలోపేతం చేసుకోవడం, సహజ వాతావరణ పరిస్థితులకు అలవాటు పడటం, సహజసిద్ధ స్వభావాన్ని పెంపొందించుకోవడంలో జీఐబీలకు ఈ కేంద్రం తోడ్పడుతుంది.

పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, రాజస్థాన్ అటవీ విభాగం, వైల్డ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఐఐ) సంయుక్తంగా చేపడుతున్న కార్యక్రమమిది. దీనికి ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ హౌబరా కన్జర్వేషన్ సాంకేతిక సహకారం అందిస్తోంది. నేషనల్ కాంపా నిధులను సమకూరుస్తోంది. పునరుత్పత్తి, శాస్త్రీయపరమైన ఆవాసాల నిర్వహణ, ముప్పు నివారణ, సామాజిక భాగస్వామ్యమే లక్ష్యంగా జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలవుతోంది.

ఈ పరిరక్షణ-పునరుత్పత్తి కార్యక్రమం గణనీయమైన పురోగతిని సాధించింది. శామ్, రామ్‌దేవ్రా వద్ద ఉన్న జీఐబీ కేంద్రాల్లో ప్రస్తుతం 97 పక్షులు ఉన్నాయి. వాటిలో అడవిలో పెట్టిన గుడ్లను పొదిగితే 40 పక్షుల జన్మించాయి. మరో 57 పక్షులను కృత్రిమ విధానంలో పునరుత్పత్తి చేశారు. వీటిలో 86 పక్షులను పునరుత్పత్తి కోసం సంరక్షణ కేంద్రాల్లో ఉంచగా, మరో 11 పక్షులను అడవిలోకి విడుదల చేయనున్నారు. కృత్రిమ పునరుత్పత్తి ద్వారా 2025లో 24, 2026లో 29 పక్షులు జన్మించాయి. ఈ కార్యక్రమం ద్వారా చేపట్టిన 'జంప్‌స్టార్ట్' విధానం లాంటి ప్రయత్నాలు ఈ జాతి పునరుద్ధరణకు తోడ్పడుతున్నాయి. దీనిలో భాగంగా పునరుత్పత్తి కేంద్రాల్లో పెట్టిన గుడ్లను ఆడపక్షులు అంగీకరించిన గూళ్లలో ఉంచడం ద్వారా రాజస్థాన్‌లో ఆరు, గుజరాత్‌లో రెండు పక్షులు పొదిగాయి.

జీఐబీ సంరక్షణ-పునరుత్పత్తి విజయవంతం కావడంతో చేపట్టిన ఈ చర్యలకు... ఆవాసాల పునరుద్ధరణకు రాజస్థాన్ అటవీ శాఖ చేపడుతున్న ప్రయత్నాలు మరింత బలాన్నిస్తున్నాయి. డెసర్ట్ నేషనల్ పార్క్ పరిధిలో దాదాపు 200 చదరపు కిలోమీటర్ల మేర కంచె వేసిన గడ్డిభూముల ఎన్‌క్లోజర్ల ఏర్పాటు వీటిలో భాగం. డబ్ల్యూఐఐ చేపట్టిన దీర్ఘకాలిక టెలిమెట్రీ అధ్యయనాల ప్రకారం ఈ ప్రాంతాలు ఈ పక్షులకు ప్రధాన సంతానోత్పత్తి ఆవాసాలుగా ఉపయోగపడుతున్నాయి. ఈ జాతి పక్షుల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు, సుప్రీంకోర్టు తీర్పు అందించిన తీర్పునకు అనుగుణంగా ఈ సంరక్షణ చర్యలు ఉన్నాయి.

సంరక్షణ కేంద్రాల్లో పెంచిన జీఐబీలను అటవీ ప్రాంతాల్లో విడుదల చేయడం... ఈ జాతి పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా వేసే ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుంది. ఇలా పెంచిన పక్షులను తిరిగి వాటి సహజ ఆవాసాల్లోకి తిరిగి ప్రవేశపెట్టేందుకు అవసరమైన విధివిధానాలను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు, మెరుగుపరిచేందుకు అవసరమైన శాస్త్రీయ అనుభవాలను ఈ కార్యక్రమం అందిస్తుంది. జైసల్మేర్‌లోని బట్టమేక పిట్టల సంరక్షణ కేంద్రాలకు శ్రీ యాదవ్ పర్యటన సందర్భంగా రాజస్థాన్ అంతటా అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.

# భారతదేశపు మొదటి వాష్-కేంద్రీకృత సామాజిక బాండును నమోదు చేసిన నాబ్‌కిసాన్: రూ.180 కోట్ల సమీకరణ

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 5:జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్) అనుబంధ సంస్థ అయిన నాబ్‌కిసాన్ ఫైనాన్స్ లిమిటెడ్... నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత (వాష్) రంగానికి ప్రత్యేకించిన దేశంలోనే తొలి సామాజిక బాండ్లను 2026 అక్టోబర్ 1న ముంబైలోని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లో నమోదు చేసింది.

ఈ బాండ్ల ఇష్యూకి మదుపర్ల నుంచి భారీ స్పందన లభించింది. మొత్తంగా 1.8 రెట్లు స్పందన దక్కింది. ఫలితంగా నాబ్‌కిసాన్ రూ.180 కోట్లను సమీకరించింది. అయిదేళ్ల కాలవ్యవధికి గాను బాండ్లకు 8.10 శాతం కూపన్ రేటు లభిస్తుంది. ఇది 2031 సెప్టెంబర్ నాటికి మెచ్యూర్ అవుతుంది. దీనికి క్రిసిల్, కేర్ సంస్థలు అత్యధిక దేశీయ క్రెడిట్ రేటింగ్ అయిన ఏఏఏ (స్థిరం)ను కేటాయించాయి.

వీటి ద్వారా సమీకరించిన నిధులను గ్రామీణ, వెనకబడిన ప్రాంతాల్లో సురక్షితమైన తాగునీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రతా సౌకర్యాలను మరింత అందుబాటులోకి తీసుకొచ్చేలా విస్తరించేందుకు ఉపయోగిస్తారు. తద్వారా ఆరోగ్యం, జీవనోపాధి, జీవన నాణ్యత మెరుగవుతాయి.

నాబార్డ్, నాబ్‌కిసాన్, వాటర్.ఓఆర్‌జీ, ట్రస్ట్ గ్రూప్, ఎన్ఎస్ఈ ప్రతినిధులు ఈ నమోదు కార్యక్రమంలో ప్రసంగించారు. అనంతరం గంట మోగించి లిస్టింగును అధికారికంగా ప్రారంభించారు.

కీలకమైన అభివృద్ధి ప్రాధాన్యాలను పరిష్కరించడంలో వినూత్న ఆర్థిక విధానాల సామర్థ్యాన్ని విజయవంతమైన వాష్ బాండ్ల జారీ తెలియజేస్తోందని నాబార్డ్ ఛైర్మన్ డాక్టర్ షాజీ కృష్ణన్ వి అన్నారు.

నీరు, పారిశుద్ధ్యం మరింత అందుబాటులోకి తీసుకురావడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యాన్ని, జీవనోపాధిని, జీవన నాణ్యతను మెరుగుపరచవచ్చని తెలియజేశారు. అదే సమయంలో ఇలాంటి ప్రాజెక్టులను లాభదాయకంగా మార్చడంలోనూ, వాణిజ్య, మూలధన మార్కెట్ల నుంచి విస్తృత భాగస్వామ్యాన్ని ఆకర్షించడంలోనూ అభివృద్ధి సంస్థలు ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాబ్‌కిసాన్ ఎండీ, సీఈవో శ్రీ ఇమ్మాను వేల్ గణేశన్ ప్రసంగించారు. అభివృద్ధి రంగాలకు మూలధన మార్కెట్లు నిధులను సమీకరించే విధానాన్ని, వాటి ద్వారా సాధించే సామాజిక ప్రభావాన్ని వాష్ బాండ్లు తెలియజేస్తున్నాయన్నారు. సమ్మిళితమైన, సుస్థిరమైన గ్రామీణాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో సుస్థిర ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న విశ్వాసాన్ని మదుపర్ల నుంచి వచ్చిన భారీ స్పందన ప్రతిబింబిస్తోంది.

సాంకేతిక సలహాదారుగా, విజ్ఞాన భాగస్వామిగా వ్యవహరిస్తున్న వాటర్.ఓఆర్‌జీ, మార్కెట్ సంస్థలు, అడ్వైజర్లు, ట్రస్టీలు, అరేంజర్లతో సహా విస్తృత స్థాయిలో భాగస్వాములు ఈ బాండ్ల లిస్టింగుకు సహకారం అందించారు.

వాష్ రంగానికి చెందిన సామాజిక బాండ్‌ను భారత్‌లోనే తొలిసారిగా లిస్ట్ చేయడం ద్వారా... సుస్థిరమైన, సమ్మిళితమైన గ్రామీణాభివృద్ధికి దోహదపడే వినూత్న ఆర్థిక పరిష్కారాలను ప్రోత్సహించడంతో పాటు, దేశీయ సుస్థిర ఆర్థిక విపణిని మరింత పటిష్టం చేసేందుకు తమ నిబద్ధతను నాబార్డ్, నాబ్‌కిసాన్ పునరుద్ఘాటించాయి.

# భక్తి గీతాల 'రాగసాగరం' పుస్తకావిష్కరణ

## కళావేదికలో ఘనంగా కార్యక్రమం..

## రచయిత చెరుకుమల్లి వెంకటేశ్వరరావు దంపతులకు సన్మానం




ఖమ్మం, అక్టోబర్ 5:వైరాలోని శ్రీ కోదండ రామాలయంలో కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ రచయిత చెరుకుమల్లి వెంకటేశ్వరరావు రచించిన భక్తి గీతాల 'రాగసాగరం' పుస్తకాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో ఎందరో మహానుభావులు తమ కీర్తనల ద్వారా భక్తి రసాన్ని ప్రజలకు అందించారని తెలిపారు. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మంలో సంగీతానికి విశిష్ట స్థానం ఉందన్నారు. లలిత కళల్లో ముఖ్యమైన సంగీతం ద్వారా భగవంతుడిని ఆరాధించడమే భక్తి గీతాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

చెరుకుమల్లి వెంకటేశ్వరరావు రచించిన భక్తి గీతాలను 'రాగసాగరం' యూట్యూబ్ వేదిక ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఆమె ప్రశంసించారు.

భక్తి గీతాలతో అలరించిన కళాకారులు

కార్యక్రమంలో నృత్య కళా భారతి, చెరుకుమల్లి భక్తి గీత బృందాల కళాకారులు భక్తి గీతాలు ఆలపించారు. నాట్య కళలకు విశిష్ట సేవలందిస్తున్న నృత్యభూషణ్ అవార్డు గ్రహీత పీవీ నటరాజును ఘనంగా సన్మానించారు. లలిత కళలను ప్రోత్సహిస్తున్న సంగీత విద్వాంసురాలు ముటుకుల హైమావతి ప్రసాద్ వాయిద్య సహకారంతో కార్యక్రమం భక్తిరసాన్ని పంచింది.

భక్తి గీతాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్న చెరుకుమల్లి వెంకటేశ్వరరావు, నిర్మల దంపతులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. సాయి మణికంఠ భక్త బృందం, శ్రీ సాయి మణికంఠ భజన మండలి, వాసవి నటరాజ బృందం, నాగసాయి నటరాజ వంశీ తదితరులు భక్తి గీతాలు ఆలపించారు. చెరుకుమల్లి వెంకటేశ్వరరావు ఆలపించిన 'నీ పూజ' భక్తి గీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

కార్యక్రమంలో విశిష్ట అతిథులు కే. దేవరాయలు, డాక్టర్ భూమేశ్వరరావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, కట్ట కృష్ణార్జున్, వనమా విశ్వేశ్వరరావు, నామ లక్ష్మినారాయణ, భూక్య వీరభద్రం, లోక వేణు, లోక రమాదేవి, నూకల అన్నపూర్ణ, 5, 12వ వార్డు కౌన్సిలర్లు కట్టా స్వరూపరాణి, మాదినేని సునీత, భక్త బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి

## పందిరిపూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు తూము చౌదరి



ఖమ్మం, అక్టోబర్ 5: లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పందిరిపూజ (కర్రపూజ) కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు తూము చౌదరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా తూము చౌదరి మాట్లాడుతూ.. దేవి నవరాత్రి ఉత్సవాలను గ్రామస్తులు, కమిటీ సభ్యులు ఐక్యంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఉత్సవాలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

అనంతరం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన 'ఎస్ఆర్ డయాగ్నోస్టిక్స్' లో ఉచిత రక్త పరీక్షల కేంద్రాన్ని తూము చౌదరి ప్రారంభించారు. నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ముందుకొచ్చిన ఎస్ఆర్ డయాగ్నోస్టిక్స్ నిర్వాహకుడు నరేందర్, ఆయన బృంద సభ్యులను అభినందించారు.

ప్రజలకు ఉపయోగపడేలా సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూనెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ నాయకుడు ఎం.డి. గౌస్ పాషా, తాటి తిరుమలేష్, బండా వెంకటేశ్వర్లు, దాసలపూడి శివ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని రాస్తారోకో..



నిజామాబాద్, అక్టోబర్ 5: పోలీసుల వేధింపులకు భయపడి పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన పోలాస సుధాకర్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబ సభ్యులు, సంఘం సభ్యులు సోమవారం ఆందోళన చేపట్టారు.

సుధాకర్ ఆత్మహత్యాయత్నం ఘటన అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో పాటు సంఘం సభ్యులు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీస్ స్టేషన్ గేట్ ఎదుట బైఠాయించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీసులు, ఆందోళనకారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు వారు తెలిపారు. ఏఎస్సై సత్తార్ తమను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించారని ఆరోపిస్తూ ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు పోలీస్ స్టేషన్ నుంచి ప్రధాన రోడ్డుపైకి వచ్చి రాస్తారోకో నిర్వహించారు. బాధితుడి కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. దీంతో ప్రధాన రోడ్డుపై కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. బాధిత కుటుంబం చేసిన ఆరోపణలపై పోలీసుల వివరణ, అధికారికంగా నమోదైన కేసు వివరాలు తెలియాల్సి ఉంది.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

నిజామాబాద్, అక్టోబర్ 5:బాల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి-44పై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ (42) మృతి చెందాడు. ఆర్మూర్ నుంచి బాల్కొండ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న శ్రీనివాస్‌ను వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనం, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు పేర్కొన్నారు.

# గురుకులంలో ఎలుకల దాడి..

నల్గొండ, అక్టోబర్ 5: గూడూరు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల-కళాశాలలో విద్యార్థినుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆదివారం రాత్రి నిద్రిస్తున్న ఐదో తరగతి విద్యార్థినులను ఎలుకలు కరిచిన ఘటన కలకలం రేపింది.

పలువురు విద్యార్థినులకు ఉపాధ్యాయినులు వైద్యం అందించినట్లు తెలిసింది. గతంలోనూ ఇలాంటి ఘటన జరిగినట్లు వారు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై పాఠశాల యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థినులను ఎలుకలు కరిచిన విషయం తెలుసుకున్న తహసీల్దార్ నాగభవాని వెంటనే గురుకులానికి చేరుకున్నారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులతో వేర్వేరుగా మాట్లాడి ఘటన వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థినులు భయాందోళనకు గురికాకుండా అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు గురుకుల ప్రాంగణంలో ఎలుకల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# గరిడేపల్లి, కీతవారిగూడెం, రాయినిగూడెంలో రాత్రివేళల్లో అవస్థలు

నల్గొండ, అక్టోబర్ 5: మండల కేంద్రంతో పాటు కీతవారిగూడెం, రాయినిగూడెం గ్రామాల్లో ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసిన సెంటర్ వీధిలైట్లు వెలగకపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం మండల కార్యదర్శి ఎస్.కె. యాకూబ్ తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజావాణిలో అధికారులకు విజ్ఞప్తి చేశారు.

డబుల్ రోడ్డు నిర్మాణ సమయంలో వీధిలైట్ల ఏర్పాటుతో పాటు వాటి నిర్వహణ బాధ్యతలను కేపీసీ కంపెనీకి అప్పగించారని యాకూబ్ తెలిపారు. రహదారి నిర్మాణ కాంట్రాక్టులో భాగంగా ఐదేళ్లపాటు వీధిలైట్ల నిర్వహణ బాధ్యతను కాంట్రాక్టర్ చేపట్టారని పేర్కొన్నారు. అయితే నిర్వహణ గడువు పూర్తికావడంతో ఇకపై వీధిలైట్ల బాధ్యత తమది కాదని కాంట్రాక్టర్ పేర్కొనడంతో సమస్య తలెత్తిందన్నారు.

వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రివేళల్లో రహదారులపై చీకటి నెలకొని ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రమాదాల నివారణ, ప్రజల భద్రత దృష్ట్యా సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

ఎంపీడీవో సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి స్థానిక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని యాకూబ్ విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీలు, మండల పరిషత్‌ల మధ్య వీధిలైట్ల నిర్వహణ బాధ్యతపై స్పష్టత తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు సైతం సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భారత తొలి 5.56 కిలోమీటర్ల ఫ్రీ - స్పేస్ క్వాంటం కీ డిస్ట్రిబ్యూషన్ లింక్ ప్రదర్శన

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 5:భాస్కరాచార్య నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్పేస్ అప్లికేషన్స్ అండ్ జియో - ఇన్ఫర్మాటిక్స్ (బీఐఎస్ఏజీ-ఎన్), ఐఐటీ గాంధీనగర్‌ల సహకారంతో క్యూఎన్యూ ల్యాబ్స్ 5.56 కిలోమీటర్ల దూరంతో భారత మొట్టమొదటి ఫ్రీ – స్పేస్ క్వాంటం కీ డిస్ట్రిబ్యూషన్ (క్యూకేడీ) లింక్‌ను విజయవంతంగా ప్రదర్శించింది.

సెప్టెంబర్ 27 – 28 రాత్రి నిర్వహించిన ఈ క్షేత్రస్థాయి ప్రయోగం ద్వారా బీఐఎస్ఏజీ-ఎన్, ఐఐటీ గాంధీనగర్‌ల మధ్య సురక్షితమైన క్వాంటం కమ్యూనికేషన్ నెట్‌వర్క్ విజయవంతంగా ఏర్పాటు అయింది. క్యూఎన్యూ ల్యాబ్స్ పాయింటింగ్, అక్విజిషన్, ట్రాకింగ్ సిస్టమ్ ఆధారంగా నిర్వహించిన ఈ ప్రయోగంలో 5 శాతంలోపు స్థిరమైన క్వాంటమ్ బిట్ ఎర్రర్ రేట్ ను సాధించారు. సెకనుకు 230?260 బిట్ల (బీపీఎస్) వేగంతో సురక్షిత కీలు రూపొందించారు. ఈ క్వాంటమ్ కీలను పోస్ట్ - క్వాంటమ్ క్రిప్టోగ్రఫీ సాంకేతికతతో కూడిన బీఐఎస్ఏజీ-ఎన్ కు చెందిన 'వేదిక్ కవచ్' ప్లాట్‌ఫామ్‌లో అనుసంధానించారు. దీంతో పరీక్షా సందేశాలను ఎండ్ - టు - ఎండ్ ఎన్‌క్రిప్షన్, డీక్రిప్షన్ ప్రక్రియల ద్వారా విజయవంతంగా భద్రపరచి, తిరిగి డీకోడ్ చేయగలిగారు.

ఈ ప్రదర్శన క్వాంటం భద్రతలోని రెండు పరస్పర పూరక శ్రేణులను - ఫ్రీ-స్పేస్ ఆప్టికల్ ఛానెల్లపై ఆధారపడిన క్యూఎన్యూ ల్యాబ్స్ హార్డ్‌వేర్ ఆధారిత 'ఆర్మోస్' క్యూకేడీ పరికరం, క్వాంటం రాండమ్ నంబర్ జనరేషన్‌తో కూడిన బీఐఎస్ఏజీ-ఎన్ 'వేదిక్ కవచ్' సాఫ్ట్‌వేర్ ఆధారిత పోస్ట్ - క్వాంటం క్రిప్టోగ్రఫీ - లను అనుసంధానించింది. ఈ సమగ్రమైన నిర్మాణ శైలి భౌతిక క్వాంటం ఛానెల్ తాత్కాలికంగా లభించని పక్షంలో కూడా భద్రతా వ్యవస్థకు పూర్తి రక్షణను నిరంతరాయంగా అందిస్తుంది.

బీఐఎస్ఏజీ - ఎన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వినయ్ ఠాకూర్ మాట్లాడుతూ, క్యూఎన్యూ ల్యాబ్స్ కు చెందిన క్యూకేడీ సాంకేతికతను వేదిక్ కవచ్‌తో అనుసంధానించడం ద్వారా ఆచరణాత్మకమైన క్వాంటమ్ - రెసిలియంట్ కమ్యూనికేషన్ వ్యవస్థల దిశగా కీలక ముందడుగు పడిందని తెలిపారు.

ఈ 5.56 కిలోమీటర్ల ప్రయోగం విజయవంతం కావడం వల్ల మరింత ఎక్కువ దూరాలకు విస్తరించే క్వాంటం - రక్షిత నెట్‌వర్క్‌లు, అలాగే శాటిలైట్ ఆధారిత క్వాంటం కమ్యూనికేషన్ వ్యవస్థల ఏర్పాటుకు మార్గం సుగమమైందని క్యూఎన్యూ ల్యాబ్స్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ సునీల్ గుప్తా అన్నారు.

ఐఐటీ గాంధీనగర్ ఐఎస్టీఎఫ్ ఇన్‌ఛార్జ్, కమాండర్ మనీష్ త్రిపాఠి (రిటైర్డ్) మాట్లాడుతూ, ఈ ప్రదర్శన ఆచరణాత్మక క్వాంటమ్ కమ్యూనికేషన్ సాంకేతికతలను ముందుకు తీసుకెళ్లడానికి విలువైన క్షేత్ర స్థాయి ఫీల్డ్ వాతావరణాన్ని అందిస్తుందని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న సురక్షిత కమ్యూనికేషన్ అవసరాలను తీర్చడానికి విద్యాసంస్థలు, స్వదేశీ సాంకేతికత, వాస్తవ ప్రపంచ ప్రయోగాలు ఎలా అనుసంధానమవుతాయో కూడా ఇది చూపిస్తుందని ఆయన పేర్కొన్నారు.

సురక్షిత కమ్యూనికేషన్ మౌలిక వసతుల రంగంలో భారత సామర్థ్యాలను మరింత అభివృద్ధి చేసేందుకు పునాదిని అందించడంతో పాటు, క్వాంటమ్ యుగంలో ఉద్భవించే భద్రతా ముప్పులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి కూడా ఈ పరీక్ష దోహదపడుతుంది.

బీఐఎస్ఏజీ - ఎన్ గురించి: ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వయంప్రతిపత్తి కలిగిన శాస్త్రీయ సంస్థ బీఐఎస్ఏజీ – ఎన్, అంతరిక్ష సాంకేతిక అనువర్తనాలు, ఉపగ్రహ సమాచార వ్యవస్థలు, జియో - ఇన్ఫర్మాటిక్స్ రంగాల్లో పనిచేస్తూ, సాంకేతికత ఆధారిత పాలనకు సహకరిస్తోంది.

ఐఐటీ గాంధీనగర్ గురించి: 2008లో ఏర్పాటయిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గాంధీనగర్ ఇంజినీరింగ్, సైన్స్, సాంకేతికత, హ్యూమానిటీస్, సామాజిక శాస్త్రాల్లో అత్యుత్తమ ప్రమాణాలకు పేరుగాంచిన ప్రముఖ విద్యాసంస్థ. ఈ సంస్థ విభిన్న శాస్త్ర పరిశోధనలను, వినూత్న విద్యా విధానాలను, వాస్తవ ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలను నిత్యజీవిత సవాళ్లకు సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై సంస్థ దృష్టి సారిస్తోంది

క్యూఎన్యూ ల్యాబ్స్ గురించి: 2016లో ఏర్పాటయిన క్యూఎన్యూ ల్యాబ్స్ క్వాంటమ్ సురక్షిత డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో భారత్‌లో ముందంజలో ఉన్న సంస్థ. దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ సంస్థకు చెందిన ఉత్పత్తులు, పరిష్కారాలు ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్నాయి.

# టాంజానియాలో జరిగే 153వ ఐపీయూ మహాసభలకు భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించనున్న శ్రీ హరివంశ్

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 5:న్యూఢిల్లీ, 2026 అక్టోబర్ 3: రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీ హరివంశ్ నాయకత్వంలోని భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం 2026 అక్టోబర్ 5 నుంచి 9 వరకు టాంజానియా యునైటెడ్ రిపబ్లిక్‌లోని అరుషాలో జరగనున్న ఇంటర్-పార్లమెంటరీ యూనియన్ (ఐపీయూ) 153వ అసెంబ్లీ, సంబంధిత సమావేశాల్లో పాల్గొనేందుకు బయలుదేరింది.

“అందరికీ సమ్మిళితత్వం, విశ్వాసం, అవకాశాల ద్వారా సుపరిపాలనను మెరుగుపరచడం, సమాజాలను సాధికారపరచడం” అనే ఇతివృత్తంపై జరిగే 153వ ఐపీయూ అసెంబ్లీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న పార్లమెంటేరియన్లు హాజరై చర్చలు నిర్వహించనున్నారు.

భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీ హరివంశ్ (ప్రతినిధి బృందం నాయకుడు), లోక్‌సభ సభ్యులు శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్, లోక్‌సభ ఎంపీ శ్రీమతి అపరాజిత సారంగి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సస్మిత్ పాత్ర, లోక్‌సభ ఎంపీ డాక్టర్ సంజయ్ జైస్వాల్, ఎంపీ శ్రీమతి కమల్‌జీత్ సెహ్రావత్, ఎంపీ డాక్టర్ లతా వాంఖడే, లోక్‌సభ ఎంపీ శ్రీమతి బిజులి కలితా మేధి, లోక్‌సభ ఎంపీ శ్రీ ఎన్‌కే ప్రేమచంద్రన్ ఉన్నారు.

ఈ ప్రతినిధి బృందం సమకాలీన ప్రపంచ ప్రాధాన్యత కలిగిన పలు అంశాలపై నిర్వహించే వివిధ సమావేశాలు, ప్యానెల్ చర్చలు, వర్క్‌షాప్‌లలో పాల్గొని, ఆయా అంశాలపై భారత్ దృక్పథాలను వెల్లడించనుంది.

పాలక మండలి, సాధారణ చర్చ, అత్యవసర అంశంపై చర్చ, ఐపీయూ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థులతో నిర్వహించే సమావేశంలో శ్రీ హరివంశ్ పాల్గొంటారు.

భారత ప్రతినిధి బృందంలోని సభ్యులు ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, శాంతి, అంతర్జాతీయ భద్రత, సుస్థిర అభివృద్ధి, మహిళల భాగస్వామ్యం, శాస్త్ర, సాంకేతికత, ఉగ్రవాద నిరోధం, ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, కీలక ఖనిజాలు, కృత్రిమ మేధ, భవిష్యత్తు ఉపాధి, సముద్ర భద్రత, వాతావరణ మార్పు, పర్వతాలు, సముద్ర పర్యావరణ వ్యవస్థల పరిరక్షణ తదితర అంశాలపై జరిగే చర్చల్లో పాల్గొంటారు.

భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం పాల్గొనడం ద్వారా ఐపీయూతో భారత్ కొనసాగిస్తున్న సన్నిహిత భాగస్వామ్యం, పార్లమెంటరీ దౌత్యం, బహుపాక్షిక చర్చలు, ప్రపంచ శాంతి, అభివృద్ధి, ప్రజాస్వామ్యం, సామాజిక సాధికారతకు సంబంధించిన అంశాలపై పార్లమెంట్ల మధ్య సహకారం పట్ల భారత్ నిబద్ధత ప్రతిబింబిస్తుంది.

# 8వ పీఎం మెమెంటోస్ ఈ-వేలంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన హర్యానా క్రీడా విజయాలు

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 5:8వ పీఎం మెమెంటోస్ ఈ- వేలంలో హర్యానాకు చెందిన ఏడు జ్ఞాపికలు ఉన్నాయి. వీటిలో క్రీడా విజయాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. అయిదు జ్ఞాపికలు క్రీడలకు సంబంధించినవి కాగా, మిగిలినవి రాష్ట్ర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయి.

ప్రజల బహిరంగ వేలం కోసం అందుబాటులో ఉన్న ఈ జ్ఞాపికలు.. విజయాలు, పట్టుదలకు సంబంధించిన స్ఫూర్తిదాయక కథలను కలిగి ఉన్నాయి. ఈ వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని నమామి గంగే ప్రాజెక్టుకు అందించనున్నారు.

ఈ సేకరణలో ప్రముఖంగా ఉన్న జ్ఞాపికల్లో హర్విందర్ సింగ్ అందించిన ఒక బాణం ఉంది. విలువిద్యలో పారాలింపిక్స్ స్వర్ణ పతకం సాధించిన తొలి భారతీయుడిగా ఆయన గుర్తింపు పొందారు. అలాగే పారిస్ 2024 పారాలింపిక్స్‌లో పురుషుల ఎఫ్41 జావెలిన్ త్రో విభాగంలో స్వర్ణ పతకం సాధించిన నవదీప్ సింగ్‌కు సంబంధించిన రెండు జ్ఞాపికలు కూడా ఉన్నాయి. ఆయన టోపీ, సంతకం చేసిన చొక్కా ఈ క్రీడా విజయానికి సంబంధించిన జ్ఞాపికలను సొంతం చేసుకునే అవకాశాన్ని ప్రజలకు కల్పిస్తున్నాయి.

పారాలింపిక్స్ బ్యాడ్మింటన్ స్వర్ణ పతక విజేత నితేశ్ కుమార్ అందించిన అసలైన యోనెక్స్ బ్యాడ్మింటన్ రాకెట్, భారత జట్టు చొక్కా కూడా ఈ సేకరణలో ఉన్నాయి. ఈ వస్తువులన్నీ కలిపి భారత క్రీడా విజయాల్లో హర్యానా అందించిన విశిష్ట సహకారాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

క్రీడలకు సంబంధించిన జ్ఞాపికలతో పాటు, ఈ సేకరణలో శీతల దేవి లోహ విగ్రహం కూడా ఉంది. అధిక నాణ్యత కలిగిన లోహంతో రూపొందించిన ఈ విగ్రహంలో సున్నితమైన, కళాత్మకమైన అలంకరణలు ఉన్నాయి. మెరిసే ముగింపు విగ్రహానికి మరింత దైవిక శోభను అందిస్తోంది.

భగవద్గీతతో హర్యానాకు ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా ధర్మక్షేత్రం కురుక్షేత్రలోని గీతా ఉపదేశ స్థలాన్ని స్మరించుకునే జ్ఞాపిక కూడా ఈ సేకరణలో ఉంది.

పీఎం మెమెంటోస్ 8వ విడతలోని ఈ ఏడు జ్ఞాపికలు హర్యానాలోని విభిన్న ప్రత్యేకతలను ఒకచోట చేర్చాయి. ఈ జ్ఞాపికల వేలం ద్వారా వాటికి మరింత విస్తృతమైన ప్రజా ప్రయోజనం చేకూరనుంది. వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని నమామి గంగే ప్రాజెక్టుకు అందించనున్నారు.

# చిరుత సంచారంతో బెంబేలెత్తిపోతున్న ప్రజలు

## చిల్లర్గి గ్రామ శివారులో రెండు దూడలపై దాడి

## భయభ్రాంతులకు గురవుతున్న పశు కాపరులు, రైతులు



నిజామాబాద్, అక్టోబర్ 5: పిట్లం మండలంలోని చిల్లర్గి గ్రామ శివారులో చిరుత సంచారం గ్రామస్తులను భయాందోళనకు గురిచేస్తోంది. చిరుత తరచూ గ్రామ శివారులోకి వస్తుండటంతో పంట పొలాలకు వెళ్లే రైతులు, రాత్రివేళ పంటలకు కాపలా వెళ్లే అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

ఇటీవల చిరుత దాడిలో చిల్లర్గి గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన పాశం వెంకటేశ్, సుధాకర్‌లకు చెందిన రెండు దూడలు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో పాడి రైతుల కుటుంబాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

చిరుత సంచారంతో గ్రామస్తులు, రైతులు భయాందోళనకు గురవుతున్న నేపథ్యంలో అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించాలని వారు కోరుతున్నారు. చిరుతను పట్టుకుని గ్రామస్తులతో పాటు పశువులు, ఇతర మూగజీవాలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి..



మహబూబ్‌నగర్, అక్టోబర్ 5:రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పోలీస్ శాఖలో 7,437 వివిధ కేటగిరీల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిందని ఊట్కూర్ ఎస్సై రమేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు అర్హత కలిగిన అభ్యర్థుల కోసం నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్ నేతృత్వంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత శిక్షణకు అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల 8వ తేదీ వరకు క్యూఆర్ కోడ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 11న నారాయణపేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణతో పాటు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందజేస్తామని ఎస్సై రమేష్ తెలిపారు. పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్యాన్ని సాధించాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్ అందించడం ద్వారా పోలీస్ శాఖ అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# శ్వేత విప్లవం 2.0ను ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి

**తెలంగాణలో శ్వేత విప్లవం**

**తూప్రాన్ డెయిరీ ప్లాంట్ నాంది**

**రూ.400 కోట్లతో అమూల్ అత్యాధునిక డెయిరీ ప్లాంట్..**

**18 నెలల్లో నిర్మాణం పూర్తి**

**రైతులకు అదనపు ఆదాయం..**

**మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు**

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి**

సంగారెడ్డి, అక్టోబర్ 5:(నేటినిజం ప్రతినిధి): సహకార వ్యవస్థతోనే రైతుల ఆర్థిక అభ్యున్నతి సాధ్యమని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు తెలంగాణలో శ్వేత విప్లవం 2.0ను ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా తూప్రాన్‌లో సుమారు రూ.400 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న అమూల్ అత్యాధునిక డెయిరీ ప్లాంట్‌కు భూమిపూజ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్లాంట్ కేవలం పారిశ్రామిక ప్రాజెక్టు మాత్రమే కాదని, తెలంగాణ పాడి రైతుల ఆర్థిక భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాబోయే 18 నెలల్లో ప్లాంట్ నిర్మాణం పూర్తిచేసి, స్థానిక మహిళలు, యువతకు ఉపాధి కల్పించడంతోపాటు పాడి రైతులకు అదనపు ఆదాయం సమకూర్చడమే లక్ష్యమన్నారు.

రైతులు ఉత్పత్తి చేసిన పాలకు సరైన మార్కెటింగ్ సదుపాయాలు లేకపోవడం, నిల్వ, ప్రాసెసింగ్, బ్రాండింగ్ సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో ఆశించిన ఆదాయం పొందలేకపోతున్నారని కిషన్‌రెడ్డి అన్నారు. తూప్రాన్ డెయిరీ ద్వారా పరిసర ప్రాంతాల రైతుల నుంచి పాలు సేకరించి ఇక్కడే ప్రాసెసింగ్ చేయడంతోపాటు పాలు, పెరుగు, మజ్జిగ, లస్సీ, పన్నీర్, ఐస్‌క్రీమ్, నెయ్యి వంటి ఉత్పత్తులను తయారు చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల పాలకు విలువ జోడింపుతో రైతులకు మెరుగైన ధర లభించడంతోపాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. వ్యవసాయం అంటే వరి, పత్తి, మిర్చి పంటలే కాకుండా భూమి ఉన్నా లేకపోయినా పశుపోషణ ద్వారా జీవనోపాధి పొందవచ్చన్నారు. చిన్న, సన్నకారు రైతులకు పాడి పరిశ్రమ అదనపు ఆదాయ వనరుగా మారుతుందని పేర్కొన్నారు. రైతులంతా విడివిడిగా కాకుండా సహకార సంఘాలుగా ఏర్పడి సమష్టిగా పనిచేస్తే బలమైన ఆర్థిక శక్తిగా ఎదగవచ్చని కిషన్‌రెడ్డి అన్నారు. సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం పెరగడంతో అవి నిర్వీర్యమయ్యాయని, వాటిని తిరిగి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులే సహకార వ్యవస్థలో భాగస్వాములైతే దళారుల దోపిడీ, అవినీతి, రాజకీయ నాయకుల పెత్తనం తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. సహకార సంఘాల ద్వారా వచ్చే ఆదాయం గ్రామాల్లోనే వినియోగమై స్థానిక ఉపాధి, ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని వివరించారు.

సహకార ఉద్యమం కేవలం వ్యాపార నమూనా కాదని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు. గుజరాత్, మహారాష్ట్ర తరహాలో తెలంగాణలోనూ సహకార వ్యవస్థను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

సహకార వ్యవస్థతో ఎలాంటి మార్పు సాధ్యమో సాబర్ డెయిరీ ప్రయాణమే నిదర్శనమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 1964లో 19 సహకార సంఘాలతో రోజుకు 5,100 లీటర్ల పాల సేకరణతో ప్రారంభమైన సాబర్ డెయిరీ నేడు రోజుకు సుమారు 50 లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్ స్థాయికి చేరిందన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యం

**అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి.. పార్టీ నేతల పిలుపు**



మహబూబ్‌నగర్, అక్టోబర్ 5: రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని బీజేపీ నారాయణపేట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. భాస్కర్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్ పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హత కలిగిన ప్రతి ఒక్కరితో ఓటరుగా దరఖాస్తు చేయించాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఊట్కూర్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంగళవారం ఉదయం 10.30 గంటలకు ఎల్‌బీనగర్ పడమటి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో బీజేపీ మండల స్థాయి విస్తృత సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాల విస్తరణ, అర్హులైన ఓటర్ల నమోదు తదితర అంశాలపై చర్చించనున్నట్లు వెల్లడించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చొరవ తీసుకోవాలని కోరారు. గ్రామాల వారీగా అర్హులైన ఓటర్లను గుర్తించి, వారికి ఓటరు నమోదు ప్రక్రియపై అవసరమైన సమాచారాన్ని అందించాలని సూచించారు.

పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంతో పాటు ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేసేందుకు ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

మంగళవారం నిర్వహించనున్న విస్తృత సమావేశానికి బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్, రాష్ట్ర నాయకుడు కొండయ్య తదితరులు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విలేకరుల సమావేశంలో ఉపసర్పంచ్ రమేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్, మండల ప్రధాన కార్యదర్శులు తార కృష్ణ, రణవీర్, మాజీ మండల అధ్యక్షుడు రమేష్, పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి హన్మంతు, నాయకులు, కార్యకర్తలు కొండన్ భరత్, రాజారెడ్డి, జగన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇర్ఫాని దర్గా 24వ ఉర్సు ఉత్సవాలు

**ప్రత్యేక ప్రార్థనలు చేసిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్- ఖవ్వాలి కళాకారులకు కానుకలు**



సంగారెడ్డి, అక్టోబర్ 5:(నేటినిజం ప్రతినిధి): సంగారెడ్డి పట్టణ శివారులోని ఇర్ఫానీ దర్గా 24వ ఉర్సు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఉర్సు ముగింపు సందర్భంగా ఆదివారం సాయంత్రం దర్గాలో ప్రత్యేక దీపారాధన, ప్రార్థనా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దీపాలు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నిర్వహించిన ఖవ్వాలి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఉర్సు ముగింపు కార్యక్రమానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

అనంతరం ఖవ్వాలి కార్యక్రమంలో పాల్గొని కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. దర్గాలకు కులమతాలకు అతీతంగా ప్రజలు తరలివస్తారని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య సోదరభావం, ఐక్యతను మరింత పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో, శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షఫీ అహ్మద్, కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్‌కుమార్, దర్గా నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' ప్రారంభం

వరంగల్, అక్టోబర్ 5: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' పథకాన్ని సోమవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో చైర్‌పర్సన్, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.

గంగారం మోడల్ స్కూల్‌లో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం పంతకాని తిరుమల మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. విద్యార్థులకు పౌష్టికమైన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత మెరుగుపడటంతో పాటు పాఠశాల హాజరు, విద్యా ప్రగతి పెరుగుతాయని తెలిపారు.

విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అల్పాహార పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పంతకాని సడువలి, రాజయ్య, బండం శోభారాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తెప్పల దేవేందర్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి స్వప్నరెడ్డి, డీసీసీ కార్యదర్శి అంగజాల అశోక్, డీసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి ఆలుబాక సుజాత, పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంక్రీట్ వనంలో జీవనాదం.. ఆరు దశాబ్దాల ప్రకృతి కావ్యం

ప్రకృతి ఒడిలో ప్రతి ప్రాణీ ఒక పరమాద్భుతం; నిఖిల చరాచర సృష్టిలో మానవుని ఉనికి విశ్వ జీవన సౌరభంలో ఒక చిన్న పరిమళం మాత్రమే. సిమెంటు అరణ్యాలుగా మారిపోతున్న మహానగరాల నడుమ పచ్చని జీవనదారగా, ప్రకృతి?మానవ అనుబంధానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది భాగ్యనగరంలోని నెహ్రూ జూలాజికల్ పార్క్. నవ్యాంధ్ర ప్రగతి పథంలో వన్యప్రాణి సంరక్షణకు, జీవవైవిధ్య వికాసానికి శాశ్వత చిరునామాగా మారిన ఈ అపురూప హరిత క్షేత్రం 1963 అక్టోబర్ 6వ తేదీన లాంఛనంగా ప్రజాబాహుళ్యానికి అంకితమైంది. చారిత్రక బహదూర్‌పురా సమీపంలో, విశాలమైన మీర్ ఆలం చెరువును ఆనుకొని దాదాపు 380 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో విస్తరించిన ఈ జంతుప్రదర్శనశాల, భారతదేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పర్యావరణ దార్శనికతకు ప్రతీకగా ఆయన పేరిట రూపుదిద్దుకుంది. అసలే ప్రాచీన రాతికొండల సహజ సౌందర్యం, దానితోడై అలరారే జలాశయం కలగలిసి వన్యప్రాణులకు ఒక అద్భుతమైన సహజ ఆవాస భూమికను ప్రసాదించాయి.

ఃహైదరాబాద్ నగరంలో జూలాజికల్ పార్క్ ఏర్పాటు వెనుక ఆసక్తికరమైన పూర్వాపరాలు దాగి ఉన్నాయి. నిజాం నవాబుల హయాంలో పాతబస్తీలోని పబ్లిక్ గార్డెన్స్ ప్రాంగణంలో అతి చిన్న జూ ఉండేది. ఇరుకైన గూళ్ళలో, ఇనుప కటకటాల మధ్య మూగజీవులు బందీలుగా జీవించడాన్ని గమనించిన నాటి పాలకులు, అటవీశాఖ నిపుణులు స్వాతంత్ర్యానంతరం వినూత్న ఆలోచన చేశారు. జంతువులను బంధించి ప్రదర్శించే సంకుచిత విధానానికి స్వస్తి పలికి, వాటి సహజ అటవీ పరిసరాలను కళ్ళకు కట్టేలా 'ఓపెన్ ఎన్‌క్లోజర్' పద్ధతిలో విస్తృత వన్యప్రాణి ఉద్యానవనాన్ని తీర్చిదిద్దాలని సంకల్పించారు. 1959లో నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ విభాగం ఆధ్వర్యంలో పనులు ప్రారంభమై, నాలుగు సంవత్సరాల నిరంతర శ్రమతో 1963లో ఇది సంపూర్ణ రూపాన్ని సంతరించుకుంది. జంతువులకు, మనుషులకు మధ్య ఇనుప కడ్డీలకు బదులుగా లోతైన కందకాలు తవ్వి సహజ అడ్డంకులను నిర్మించడంలో నెహ్రూ జూ అప్పట్లోనే దేశవ్యాప్తంగా నూతన సాంకేతిక ఒరవడిని సృష్టించింది.

ఈ జంతుప్రదర్శనశాల కేవలం విహార స్థలం మాత్రమే కాదు; జీవపరిణామ క్రమాన్ని, జంతుస్వభావాన్ని నిశితంగా బోధించే బహిరంగ విజ్ఞానపీఠం. ప్రస్తుతం ఇక్కడ దాదాపు 160కి పైగా జాతులకు చెందిన రెండు వేలకు పైగా వన్యప్రాణులు, పక్షులు, సరీసృపాలు స్వేచ్ఛా వాతావరణాన్ని అనుభవిస్తున్నాయి. భారత ఉపఖండంలోనే తొలిసారిగా 1974లో ప్రారంభమైన సఫారీ పార్క్ ఇక్కడి మణిహారం. సుమారు 30 హెక్టార్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సఫారీలో పర్యాటకులు రక్షిత వాహనాలలో పయనిస్తుండగా, గంభీరమైన బెంగాల్ పులులు, ఆసియాటిక్ సింహాలు, ఎలుగుబంట్లు, జింకల మందలు తమ సహజ ఆవాసాల్లో సంచరిస్తూ దర్శనమిస్తాయి. ఈ దృశ్యం సందర్శకులలో కలిగించే రోమాంచిత అనుభూతి వర్ణనాతీతం. జంతువులు పంజరాల్లో ఉండి మనుషులు బయట తిరిగే విధానాన్ని తారుమారు చేస్తూ, మనుషులే రక్షిత వాహనంలో ఉండి జంతువుల స్వేచ్ఛను తిలకించే వైభవం ఇక్కడ సాకారమైంది.

ఃఅంతరించిపోతున్న దుస్థితిలో ఉన్న జంతు జాతుల పరిరక్షణలో, కృత్రిమ సంతానోత్పత్తి కేంద్రాల నిర్వహణలో నెహ్రూ జూలాజికల్ పార్క్ నమోదు చేసిన విజయాలు అపూర్వం. భారతీయ ఖడ్గమృగాలు, ఆసియాటిక్ సింహాలు, తెల్ల పులులు, మౌస్ డీర్

### 1963 అక్టోబర్ 6న ప్రారంభమైన నెహ్రూ జూలాజికల్ పార్క్

(మూషిక జింకలు), గరుడ పక్షులు, మగ్గర్ మొసళ్ల సంతతిని శాస్త్రీయ పద్ధతుల్లో వృద్ధి చేయడంలో ఇక్కడి నిపుణులు విశేష ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా అంతరించిపోతున్న 'మౌస్ డీర్' పునరుత్పత్తి ప్రాజెక్టు విజయవంతమై, వాటిని అమ్రాబాద్, కవ్వాల్ అభయారణ్యాల్లోకి తిరిగి విడుదల చేసిన సంఘటన దేశ పర్యావరణ చరిత్రలోనే ఒక మైలురాయి. అంతేకాక, రాత్రివేళల్లో మాత్రమే సంచరించే నిశాచర జీవుల కోసం 1980వ దశకంలో దేశంలోనే మొట్టమొదటి సారిగా నిర్మించిన 'నాక్టర్నల్ నిమల్ హౌస్' జంతుశాస్త్ర పరిశోధకులను ఎంతగానో ఆకర్షించింది. పగటిపూట రాత్రి వాతావరణాన్ని, రాత్రివేళల్లో వెలుగును సృష్టించి గుడ్లగూబలు, పునుగు పిల్లులు, గబ్బిలాలు వంటి జీవుల అంతరంగ ప్రవర్తనను వీక్షించే సౌలభ్యాన్ని ఇది అందించింది.

ఃవిశాలమైన మీర్ ఆలం చెరువు ఒడ్డున ఉన్న చెట్లు ప్రతి శీతాకాలంలో సుదూర దేశాల నుంచి వలస వచ్చే విదేశీ విహంగాలకు విడిదిగా మారుతాయి. పెలికాన్లు, పెయింటెడ్ స్టార్క్స్, హెరాన్లు వంటి లెక్కలేనన్ని జలపక్షులు ఇక్కడి చెట్లకొమ్మలపై గూళ్ళు కట్టుకొని ప్రకృతి సంగీతాన్ని వినిపిస్తుంటాయి. ఈ ఆవరణలోని ప్రశాంత హరితవనాలు నగర కాలుష్యాన్ని హరించి పరిశుద్ధ ప్రాణవాయువును అందించే గొప్ప లంగ్ స్పేస్‌గా పనిచేస్తున్నాయి. చిన్నారులను ఆకట్టుకునే టాయ్ ట్రైన్ ప్రయాణం, డైనోసార్ల నమూనాలతో కూడిన జురాసిక్ పార్క్, ఆక్వేరియం, సీతాకోకచిలుకల పార్క్, నేచురల్ హిస్టరీ మ్యూజియం వంటి విభాగాలు విద్యార్థులకు వినోదంతో కూడిన విజ్ఞానాన్ని సమకూరుస్తున్నాయి. పాఠ్యపుస్తకాల్లో చిత్రాల రూపంలో చూసే వన్యజీవులను రక్తమాంసాలతో, సహజ చేష్టలతో




ప్రత్యక్షంగా దర్శించినప్పుడు చిన్నారుల లేత మనస్సుల్లో జీవకారుణ్య భావన దృఢంగా నాటుకుంటుంది.

ఃపర్యావరణ సమతుల్యతలో సమస్త జీవకోటి ప్రాముఖ్యతను గుర్తించడమే నిజమైన సభ్యతా వికాసం. భూమి కేవలం మానవజాతి భోగభాగ్యాల కోసం నిర్మించబడింది కాదు; గడ్డిపోచ మొదలుకొని గజరాజు వరకు ప్రతి ప్రాణికీ ఇక్కడ సమాన జీవన హక్కు ఉంది. ఆహారపు గొలుసులో ఒక చిన్న కొండీ తెగిపోయినా యావత్ పర్యావరణ చక్రం కుప్పకూలిపోతుందన్న శాస్త్రీయ సత్యాన్ని ఈ జంతుప్రదర్శనశాల అనునిత్యం గుర్తుచేస్తుంది. దశాబ్దాలుగా కోట్లాదిమంది సందర్శకులకు సేవలందిస్తూ, అరవై ఏళ్లకు పైబడిన తన ప్రస్థానంలో ఎన్నో తరాల ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసిన ఈ జూ పార్క్ సంరక్షణ మనందరి బాధ్యత. ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని కాపాడుతూ, మూగజీవులను వేధించకుండా, పరిశుభ్రతను పాటిస్తూ పర్యావరణ స్పృహతో మెలగడమే మనం ప్రకృతికిచ్చే నిజమైన గౌరవం. ఆకుపచ్చని ఆశల సమ్మేళనంగా, సహజీవన సౌందర్య ప్రతీకగా విరాజిల్లుతున్న హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్ తరతరాలకూ ప్రకృతి పరిమళాలను పంచుతూ చిరంజీవిగా వర్ధిల్లుతోంది.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 5:(నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలు వేములవాడ జూనియర్ కళాశాల మైదానంలో కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా పోటీలు కొనసాగుతుండగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి పరిశీలించి.. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పోటీల నిర్వహణ, క్రీడాకారులు పాల్గొనడం పై జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరిశీలనలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరాల శేఖర్, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# చాక్లెట్ల రూపంలో దాచిన కొకైన్, కార్-పూలింగ్ ట్యాక్సీలో ప్రయాణిస్తున్న వ్యక్తి నుంచి హెరాయిన్ స్వాధీనం

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 5:డ్రగ్స్ అక్రమ రవాణాపై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) ఉక్కుపాదం మోపుతోంది. ఈ క్రమంలో 2026 సెప్టెంబర్ 29, 30 తేదీల్లో నిర్వహించిన మూడు వేర్వేరు దాడుల్లో మొత్తం 15.59 కేజీల ప్రమాదకరమైన ఆంఫెటమైన్, కొకైన్, హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. ఎన్‌డీపీఎస్ చట్టం-1985 ప్రకారం అయిదుగురు అరెస్టయ్యారు.

డీఆర్ఐ, నార్కోటిక్స్ సెంట్రల్ బ్యూరో (సీబీఎన్) సంయుక్తంగా సెప్టెంబర్ 30, 2026న తనిఖీలు చేపట్టాయి. ఇందులో భాగంగా మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని-దేవాస్ టోల్ ప్లాజా వద్ద ఆంఫెటమైన్ తరలిస్తున్నారన్న అనుమానంతో మహీంద్రా థార్ వాహనాన్ని అడ్డుకున్నాయి. వాహనం ఆపమని సంకేతాలిచ్చినప్పటికీ, బారికేడ్‌ను ఢీకొట్టి వాహనం వేగంగా ముందుకు దూసుకెళ్లింది. వేగంగా వాహనంలో పారిపోతున్న నిందితుడిని సుమారు ఒకటిన్నర గంటల పాటు అంతే వేగంతో అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఎట్టకేలకు ఇండోర్‌లోని బిచోలి మర్దానా సమీపంలో అతన్ని పట్టుకున్నారు. వాహనాన్ని తనిఖీ చేయగా, వెనక డోర్‌కు అమర్చిన స్పేర్- టైరు లోపల డ్రగ్స్ బయటపడ్డాయి. అందులో 21 ప్యాకెట్లలో తెలుపు-పసుపు రంగులో 7.116 కేజీల స్ఫటిక ఆకారంలోని ఉన్న పదార్థాన్ని గుర్తించారు. ఎన్‌డీపీఎస్ ఫీల్డ్ టెస్ట్ కిట్ ద్వారా దాన్ని పరీక్షించగా, అది ఆంఫెటమైన్‌గా నిర్ధారణ అయింది. వాహనంతో పాటు డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుని, ఎన్‌డీపీఎస్ చట్టం-1985 ప్రకారం ముగ్గురు వ్యక్తులను అధికారులు అరెస్టు చేశారు.

కొకైన్ అక్రమ రవాణాకు సంబంధించి నిఘా వర్గాల సమాచారం ఆధారంగా 29.09.2026న డీఆర్ఐ అధికారులు దాడులు నిర్వహించారు. దోహా నుంచి హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చిన భారత ప్రయాణికుడిని డీఆర్ఐ అధికారులు అడ్డుకున్నారు. అతని లగేజీ బ్యాగును పరిశీలించగా, ఏడు చాక్లెట్ ట్యూబులు దొరికాయి. ఉండాల్సిన దానికన్నా అవి బరువు ఎక్కువ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ ట్యూబుల్లో చాక్లెట్లతో పాటు 207 లేత పసుపు రంగు క్యాప్సూల్స్ ఉన్నాయి. నార్కోటిక్ డ్రగ్ డిటెక్షన్ కిట్ సాయంతో క్యాప్సూల్స్‌లోని తెల్లని పొడిని కొకైన్‌గా అధికారులు నిర్ధారించారు. మొత్తం 4.9 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌డీపీఎస్ చట్టం-1985 ప్రకారం ప్రయాణికుడిని అరెస్టు చేశారు.

మాదకద్రవ్యాలకు సంబంధించి ఖచ్చితమైన సమాచారంతో 29.09.2026న డీఆర్ఐ అధికారులు పంజాబ్‌లోని జలంధర్ నగర శివార్లలోని ఫిల్లౌర్ సమీపంలో నిఘా ఏర్పాటు చేశారు. సట్లెజ్ నదిపై వంతెన వద్ద ఎన్నో వాహనాలను తనిఖీ చేసిన తర్వాత అనుమానితుడు రెంటల్ కార్-పూలింగ్ టాక్సీలో ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు.

అనుమానితుడిని తనిఖీ చేయగా, అతని వద్ద ఉన్న నీలిరంగు బ్యాక్ ప్యాక్ లోపల మూడు ప్యాకెట్లు లభించాయి. ప్రతి ప్యాకెట్‌లో రెండు చిన్న ప్యాకెట్లున్నాయి. ఫీల్డ్ టెస్ట్ కిట్ ద్వారా పరీక్షించగా, ఆ ప్యాకెట్లలోని పదార్థం హెరాయిన్ గా తేలింది. మొత్తం 3.574 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుని, ఎన్‌డీపీఎస్ చట్టం-1985 ప్రకారం నిందితుడిని అరెస్టు చేశారు.

విభిన్న రవాణా మార్గాలను, నూతన గోప్యతా విధానాలను పసిగట్టటంలో డీఆర్ఐ విజయం సాధించారు. డ్రగ్స్ అక్రమ రవాణా వ్యవస్థలను అణచివేసేందుకు, దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాల కదలికలను నిరోధించేందుకు డీఆర్ కట్టుబడి ఉంది.

# చైతన్యవంతమైన విజ్ఞాన సమాజ నిర్మాత ఉపాధ్యాయుడు

### శాతవాహన విసి ఆచార్య ఉమేష్ కుమార్




హైదరాబాద్, అక్టోబర్ 5: రాబోయే తరాలను చైతన్యవంతం చేస్తూ విజ్ఞాన పౌర సమాజాన్ని నిర్మించే బృహత్తర బాధ్యతను ఉపాధ్యాయుడు తన భుజాన వేసుకుంటున్నాడని శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు ఉమేష్ కుమార్ అన్నారు. ఈ రోజు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శాతవాహన లయన్స్ క్లబ్ నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పౌర సమాజం ప్రమేయంతో విద్యార్థులు ఉన్నత విలువను నేర్చుకొని ఆదర్శవంతమైన జీవితాన్ని గడుపుతారని అన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య సతీశ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యావంతుడు తన గురువులకు కృతజ్ఞతగా ఉండాలని, ఉపాధ్యాయుడిని నమ్మిన యువత సన్మార్గంలో ముందుకు అడుగులు వేస్తారని అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ సమన్వయకర్త లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ యునెస్కో ప్రతిపాదనతో 1966 నుంచి ప్రపంచవ్యాప్తంగా 05 అక్టోబర్ రోజు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామని చెప్పారు. ప్రపంచంలోని 10 కోట్లు, భారతదేశంలో ఒక కోటి ఉపాధ్యాయులు ఉన్నారని, నేడు మనం ఇక్కడ చేస్తున్న సన్మానం అందరు టీచర్లకు అందినట్లు భావించాలని అన్నారు. శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మర్రిపల్లి మహేందర్ నేతృత్వంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో విసి ఆచార్యులు యు ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్‌లను శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, లయన్ నార్ల వేణుగోపాల్, లయన్ పచ్చునూరి సురేందర్, లయన్ ఎం దయాకర్ రెడ్డి, లయన్ మాడిశెట్టి గోపాల్, లయన్ వి నారాయణలతో పాటు యూనివర్సిటీ ఓఎస్‌డి ఆచార్య హరికాంత్, ప్రిన్సిపాల్ ఆచార్య రంగ ప్రసాద్, ఆచార్య పద్మావతి, ఆచార్య రమాకాంత్ అధ్యాపకులు, 200 మంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' ప్రారంభం

### విద్యార్థుల ఆరోగ్యం, ఏకాగ్రత, విద్యా ప్రగతికి పౌష్టికాహారం దోహదం: ఏఎంసీ చైర్‌పర్సన్ తిరుమల

ఖమ్మం, అక్టోబర్ 5: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' పథకాన్ని సోమవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో చైర్‌పర్సన్, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.

గంగారం మోడల్ స్కూల్‌లో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం పంతకాని తిరుమల మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. విద్యార్థులకు పౌష్టికమైన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత మెరుగుపడటంతో పాటు పాఠశాల హాజరు, విద్యా ప్రగతి పెరుగుతాయని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షల శాశ్వత గృహాలను అందించాలన్న మోదీ ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకం

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 5:ఆంధ్రప్రదేశ్ సమగ్ర, గ్రామీణాభివృద్ధికి నూతనోత్తేజం ఇస్తూ... కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన గుంటూరు జిల్లా, బుర్రిపాలెం గ్రామంలో ఆదివారం ఒక ముఖ్యమైన కార్యక్రమం జరిగింది. రాష్ట్రంలో రూ. 3,600 కోట్లతో 3 లక్షల శాశ్వత గృహాలను నిర్మించే కార్యక్రమాన్ని ఈ వేదికగా ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో... దేశంలోనే తొలి 3డి నిర్మాణ సాంకేతికతతో నిర్మించిన 177 ఇళ్లతో కూడిన పైలట్ ప్రాజెక్టుకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ సభనుద్దేశించి శ్రీ చౌహాన్ మాట్లాడుతూ... ఢిల్లీలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, అమరావతిలో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు మధ్య 'డైనమిక్ భాగస్వామ్యం' రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు '360 డిగ్రీల (అన్ని రంగాల్లో) అభివృద్ధి'ని కొనసాగిస్తోందని వ్యాఖ్యానించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా, తెనాలి మండలం, చరిత్రాత్మక బుర్రిపాలెం గ్రామం ఈ రోజు గ్రామీణాభివృద్ధిలో ఒక కొత్త విజయాన్ని సాధించింది. కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సంయుక్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్ 2.0) కింద 3 లక్షల శాశ్వత గృహాల నిర్మాణ ప్రాజెక్టును ప్రారంభించారు. రూ. 14 కోట్ల వ్యయంతో నిర్మించనున్న, దేశంలోనే తొలి 3డి-నిర్మిత గృహాలతో కూడిన పైలట్ ప్రాజెక్టునూ వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ మంత్రులు శ్రీ నాదెండ్ల మనోహర్, శ్రీ కొలుసు పార్థసారథి, శ్రీ కందుల దుర్గేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పీ.ఎన్. మాధవ్, రాజ్యసభ సభ్యులు శ్రీ లింగమనేని రమేష్, ఎమ్మెల్సీ శ్రీ ప్రసాద్, పాఠశాల కార్యదర్శి శ్రీ బాతు తాత్యా బాబు సహా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, వేలాది మంది గ్రామస్తులు, రైతులు, మహిళలు హాజరయ్యారు.

"ఆంధ్రప్రదేశ్‌కు కేవలం 76,000 ఇళ్ల కోటా మాత్రమే ఉందని నా మంత్రిత్వ శాఖ అధికారులు నాతో చెప్పారు. అయితే, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు 'తన రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కలను నెరవేర్చాలని కోరుకుంటున్నాననీ, ఇంకా ఎక్కువ ఇళ్లు అవసరమని' అడిగారు. ప్రధానమంత్రి మోదీ ఆశీస్సులతో... మేం కేవలం 76,000 ఇళ్లు కాకుండా, ఏకంగా 3 లక్షల శాశ్వత గృహాలను మొదటి విడతగా ఆంధ్రకు అందజేశాం." అని కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. "శ్రీ చంద్రబాబు చిరునవ్వుతో... 'మనసు ఇంకా ఎక్కువ కోరుకుంటోంది'... మాకు మరో 6 లక్షల ఇళ్లు కావాలి అన్నారు. నేను ఆయనతో, 'చంద్రబాబు గారూ, భారత ప్రభుత్వం మొత్తం మీదే, నేనూ మీవాడినే. ఈ 3 లక్షల ఇళ్లను పూర్తి చేయండి... ఆ వెంటనే మరో 3 లక్షలు, ఆ తర్వాత ఇంకో 3 లక్షల ఇళ్లు మంజూరు చేస్తాం. ఆంధ్రలోని ప్రతి ఒక్క పేద కుటుంబానికి శాశ్వతంగా ఇల్లు లభిస్తుంది."' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

బుర్రిపాలెం, ఓబులనాయుడుపాలెంలో ప్రారంభమవుతున్న 3డి కాంక్రీట్ ప్రింటింగ్ ప్రాజెక్టును దేశంలో గృహ నిర్మాణ విప్లవంగా కేంద్ర మంత్రి అభివర్ణించారు. ఈ పైలట్ ప్రాజెక్టు వల్ల సమయం, ఖర్చు, శ్రమ గణనీయంగా ఆదా అవుతాయని ఆయన పేర్కొన్నారు. యంత్రాలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి... సాంప్రదాయ గృహాల కంటే ఎంతో ఉన్నతమైన మన్నికతో, సుదీర్ఘ కాలం ధృడంగా నిలిచి ఉండే ఈ ఇళ్లను కేవలం ఆరు నెలల్లోనే పూర్తి చేయనున్నారు.

పార్లమెంటులో చట్టాన్ని ఆమోదించడం ద్వారా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ ఏకైక శాశ్వత రాజధాని హోదాను అమరావతికి సాధించి పెట్టారని కేంద్ర మంత్రి తెలిపారు. రూ.15,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్నీ విడుదల చేశారని శ్రీ చౌహాన్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 100 శాతం గ్రాంటుతో పోలవరం జీవనాధార ప్రాజెక్టు ఇప్పుడు పూర్తి వేగంతో పూర్తవుతోంది. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం రాష్ట్ర కనెక్టివిటీని కొత్త శిఖరాలకు తీసుకువెళుతుంది అని ఆయన వివరించారు. రైతులు, మహిళల సాధికారతను ప్రముఖంగా ప్రస్తావించిన కేంద్ర మంత్రి శ్రీ చౌహాన్... కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ. 6,000 పీఎం-కిసాన్ సమ్మాన్ నిధికి ముఖ్యమంత్రి నాయుడు గారు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రూ. 14,000 అదనంగా చేర్చారని తెలిపారు. రాష్ట్రంలో రైతులకు చరిత్రాత్మక వార్షిక ఆర్థిక సహాయంగా రూ. 20,000 అందిస్తున్నారని పేర్కొన్నారు. పండ్లు, పూలు, కూరగాయలు, ఔషధ పంటల కోసం ఆంధ్రను దేశంలోనే అతిపెద్ద ఉద్యానవన కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. స్వయం సహాయక బృందాల గురించి చర్చిస్తూ... రాష్ట్రంలో ఇప్పటికే 23 లక్షల మంది మహిళలు 'లఖ్‌పతి దీదీలు'గా మారారనీ, ఈ సంఖ్యను 60 లక్షలకు పెంచడమే ఎన్‌డీఏ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా ఢిల్లీ వెలుపల జాతీయ 'సరస్ మేళా'ను ఈ నెల 15న ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్నామనీ, దీనిని రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ప్రారంభించనున్నారని కేంద్ర మంత్రి ప్రకటించారు.

వేదికపైకి రాగానే కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్... "భారత్ మాతా కీ జై", "శ్రీ వెంకటేశ్వర భగవాన్ కీ జై" అనే నినాదాల నడుమ అనర్గళమైన తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఆంధ్రభూమి... జ్ఞానం, విజ్ఞానం, ప్రతిభ, గొప్ప సంప్రదాయాల సంగమమని ఆయన అభివర్ణించారు. తెనాలి రాముని జన్మస్థలమైన ఈ పవిత్ర భూమికి నమస్కరిస్తూ ఆయన ఇలా అన్నారు... "తెలుగు భాష తేనె కన్నా మధురమైనది. ఈ రోజు అది దేశమంతటా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంటోంది. నేను మధ్యప్రదేశ్‌కు 'మామ'ను అయితే... ఆంధ్రప్రదేశ్‌కూ 'మామ'నే. ప్రజలకు సేవ చేయడం నాకు దేవుడిని పూజించడంతో సమానం. ఇక్కడి ప్రజల స్ఫూర్తిని, నిజాయితీని, అభిరుచిని చూస్తుంటే మనసులో ఒకే ఆలోచన మెదులుతుంది. 'నిజంగా, మీ అందరినీ కలవాలని ఎంతగానో కోరుకుంటున్నాను!'" అని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు.

తన సహచరులు, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని పూర్వీకుల గ్రామమైన బుర్రిపాలెంను సందర్శించడం సంతోషంగా ఉందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ పేర్కొన్నారు. "చంద్రశేఖర్ గారు 'అమెరికా నుంచి తిరిగి వచ్చినవారు.' ఆయనకు గ్రామ జీవితం, గ్రామీణాభివృద్ధి అర్థమవుతాయా అని మొదట్లో నేను సందేహించాను. అయితే, ప్రజలతో ఆయనకున్న గాఢమైన అనుబంధం, సేవాభావం, ఆయన పనిలో స్పష్టతను చూసి ఆశ్చర్యపోయాను. 'చంద్రబాబు' నిజమైన ప్రతిభను గుర్తించి, దాన్ని మరింత మెరుగుపరిచి, ప్రజా సేవ కోసం రాజకీయ రంగంలోకి తీసుకువస్తారు" అని కేంద్ర మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని చైతన్యవంతమైన, అంకితభావం గల, నిర్ణయాత్మక నాయకత్వానికి ప్రతిరూపంగా అభివర్ణించారు. ఆంధ్రను ప్రపంచ ఐటీ కేంద్రంగా మార్చింది శ్రీ నాయుడేననీ... అదే దార్శనిక విధానం నేడు అమరావతిని ఏఐ, క్వాంటం టెక్నాలజీ, డేటా సెంటర్లు, అధునాతన తయారీ రంగాల్లో ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతోందని కేంద్ర మంత్రి తెలిపారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar,Hyderabad-500020. Telangana.
'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.